

16వ పేజీలో...

## ప్రజలందరిలో వసుధైక కుటుంబం భావన వెల్లి విరియాలి

ప్రపంచమంతటా శాంతి సమకూరాలి


సర్వ మానవాళి రక్షణ కోసం సిలువ మోసిన ఏసుప్రభువు

దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింపజేయాలి


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

శనివారం 04, ఏప్రిల్ 2026 16 పేజీలు




# మున్సిపాలిటీలో ..కోట్లు స్వాహా

**సత్తుపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** సత్తుపల్లి సర్దార్ జలగం వెంగళరావు మున్సిపాలిటీలో కోట్లాది రూపాయలు ప్రజల సొమ్ము దుర్వినియోగం కావడానికి కారకులైన అవినీతి అక్రమార్కులపై ఖమ్మం యాంటీ కరప్షన్ బ్యూరో వై రమేష్ నేతృత్వంలో 18 మంది సభ్యులు గల బృందం 18 గంటలపాటు సోదాలు జరిపి ఆర్థిక అక్రమాలలోపాలు కనిపెట్టారు. మున్సిపాలిటీలో ఆదాయాలు 22 కోట్ల వరకు వసూలు చేయాల్సి ఉండగా కేవలం ఏడు కోట్ల రూపాయలు వసూలు అయినయి అని అధికారులు, సిబ్బంది, చేతులు దులుపుకొని మిగతావి వసూలు కాలేదు అని చెప్పటం వెనుక ఆంతర్యం ఏమిటి అని పట్టణ ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

అవినీతి అక్రమార్కులపై కొనసాగుతున్న ఏసీబీ విచారణ..

మున్సిపాలిటీ ప్రక్షాళన దిశగా పాలకవర్గం

16 వ పేజీలో...

ఏసీబీ అధికారుల తనిఖీల్లో ఎల్ఆర్ఎస్, హౌస్ టాక్స్ ల, బోర్డింగుల విషయంలో అధికారులకు సిబ్బందికి మధ్య లక్షల్లో పెద్ద ఎత్తున డబ్బులు మారాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా బిల్లు కలెక్టరుగా వ్యవహరిస్తున్న నాగు బండి నరసి ంహారావు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు మధ్య



2వ పేజీలో...

అక్రమ ఇసుక లీడ్‌పై..

# "ఆ నలుగురి సంతకాలు" !!

ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ లేని చోట ఇదెలా సాధ్యం

"కుడుములపాడు వాగు" పేరుని పొందుపరిచారు

పర్యావరణ నిబంధనలకు ఇది విరుద్ధం కాదా

ఇలా ఎన్నాళ్ళనుంచీ సాగుతున్నది

ఎన్‌జిటిలో ఇప్పటికే ఇరిగేషన్‌కి భారీ పెనాలిటీలు

కనీస అవగాహన లేకపోవడం విడ్డూరం

ఇరిగేషన్ కి న్యాయసంకటం తప్పేట్టు లేదు

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** అశ్వారావుపేట మండలంలోని ఓ ప్రధాన చెక్‌డ్యాం నిర్మాణానికి "కుడుములపాడు వాగు ఇసుక" వాడేసుకొమ్మంటూ "లీడ్‌స్టేట్‌మెంట్" ఖరారు చేసింది..స్థానిక నీటిపారుదల ఇంజనీరింగ్ విభాగం. దీనిపై ఎఇ,డిఇఇ,ఇఇ,ఎస్ఇ ఈ నలుగురు ఇంజనీర్లూ సంతకాలు పెట్టేసి.,అధికారిక ధృవీకరణ (రాటిఫై) ఇచ్చేశారు. ఆమేరకు కమ్మంపాడు వాగులో చెక్‌డ్యాం చకచకా సాగిపోతున్నది కూడా. శాండ్ క్వాలిటీ సంగతిని పక్కనె ఎడితే.,అసలు ఈవాగు నుంచి సేకరించకూడదు. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ ద్వారా హైలెవెల్ సర్వేల అనంతరం మాత్రమే ఓ ప్రదేశంలో ఇసుక సేకరణకు అనుమతులొస్తాయనే విషయాన్ని ఇప్పటికి చాలాసార్లు ఏక్టలను ఉదహరిస్తూ చెప్పడం జరిగింది.

"కుడుములపాడు" వాగు నుంచి ఏకోణంలో చూసినా ఇక్కడ ఇసుక తవ్వకాలు చట్టరీత్యా నేరం. మరి ఈ మాత్రం ఇంజనీర్లకు తెలియదా అంటే.,ఎందుకు తెలియదు. తెలిసినా ఇలాటి ప్రశ్నలు వారికి ఇప్పటిదాకా ఎవరినుంచీ ఎదురు కాలేదు. అందుకనే ఇదొక ఆనవాయితీగా మారింది. లేకపోతే చట్టానికి విరుద్ధంగా

# ఇది కారు ప్రభుత్వమా.! కాంగ్రెస్ ప్రభుత్వం..!





కొత్తగూడెం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి వాటి పరిష్కారానికి చొర చూపేందుకు ఏర్పాటుచేసిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రజా పాలనలో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలో మున్సిపల్ కార్పొరేషన్ వార్డులు డివిజన్లో గ్రామ సభలను

గ్రామ సభలో టిఆర్ఎస్ బ్యానర్ పై కాంగ్రెస్ ఫ్లెక్సీలు

వివాదాలకు కారణమైన వార్డు సభ్యులు

కార్పొరేటర్లకు బదులు కుటుంబ సభ్యులు హాజరు


గందరగోళంలో డివిజన్ ప్రజలు

మమా అనిపించిన అధికారులు

2వ పేజీలో...

# దళారుల చేతికి కొనుగోలు కేంద్రాలు

ఇల్లందు, ప్రభాతవార్త: సింగరేణి మండలంలో మొక్కజొన్న రైతుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు అందని ద్రాక్షగా మారగా, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లోపంతో రైతులు దళారుల కటకటాల్లో చిక్కుకుని తీవ్రంగా నష్టపోతున్నారు. మండలంలో ఇప్పటికీ మొక్కజొన్న




11వ పేజీలో...

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయని ప్రభుత్వం

దళారుల చేతిలో దగాప డుతున్న రైతులు

సింగరేణి మండలంలో ప్రారంభం కానీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు

ఇతర మండలాలకు వెళ్లలేని రైతన్నలు

మద్దతు ధర కంటే తక్కువకే పంటను దక్కించుకుంటున్న దళారులు

సింగరేణి మండలం పై ఎమ్మెల్యే స్పందిస్తారా..

వ్యవసాయ కార్మిక సంఘాలు ముందుకు వస్తాయా

# అక్రమ ఇసుక లీడ్‌పై “ఆ నలుగురి సంతకాలు” !!

ఆ వాగుపేరిట జారీ కాబడిన “లీడ్‌స్టేట్‌మెంట్” మీద సాక్షాత్తూ సూపరింటెండెంటే అనుమతించడం విడ్డూరం. ఈ “లీడ్ స్టేట్‌మెంట్” ని కొందరు నేరుగా ఎన్‌జిటిలో సవాల్ చేయనున్నారు. అదే జరిగితే న్యాయ సంకటం ఎదురుకావచ్చు. నిజానికి ఇదేమీ ఆ ఇంజనీర్ల సొంతింటి వ్యవహారం కాదు. వారూ ప్రజల కోసమే పాడుపడతారు. ఇందులో వ్యక్తిగత ప్రయోజనాలేమీ ఉండకపోవచ్చు. అయినా చట్టపరిధిలోకి వెళ్ళాక ప్రాసిక్యూషన్ని ఎదుర్కోక తప్పదు కదా. ఇలాంటి వ్యవహారాల్లో ఇప్పటికే భద్రాద్రికొత్తగూడెం జిల్లా నీటిపారుదల విభాగానికి బొప్పి కట్టింది. సీతమ్మసాగర్ బహుళార్ధసాధక మెగా ప్రాజెక్ట్‌ని “ఇసి” క్లియరెన్స్ లేకుండానే మొదలెట్టి జరిమానాలు వేయించుకుని ఓపక్క ఉక్కిరిబిక్కిరి అవుతున్నారే. మళ్ళీ ఇలాంటి వివాదంలో వేళ్ళూ కాళ్ళూ పెడితే ఇబ్బంది పడేది వీళ్ళేగా.

### సీతమ్మసాగర్ లో రూ.53.41 కోట్ల పెనాలిటీ

కేంద్ర పర్యావరణ అటవీ అనుమతులు లేకుండా నిర్ణయాలు తీసుకున్నందుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తెలంగాణా ప్రభుత్వానికి రూ.53.41 కోట్ల పెనాలిటీ విధించిన విషయం అందరికీ తెలిసిందే. ఇదెప్పుడో కాదు సరిగ్గా ఏడాది క్రితమే. 30.06.2021 నుంచి 23.03.2023 తేదీల మధ్యన మొత్తం 632 రోజుల చట్ట ఉల్లంఘన జరిగినందుకు మొత్తం ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.3841.89 కోట్లకు గానూ.,1.5 శాతం పెనాలిటీని ఇంపోజ్ చేస్తూ ఆదేశాలిచ్చింది ఎన్‌జిటి. సరే దరిమిలా రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్‌కి వెళ్ళిందా లేదా ఇంకేదైనా మరో మార్గాన్ని వెదుక్కుందా అనేది అప్రస్తుతం కానీ.,నియమనిబంధనలను విరుద్ధంగా వెళ్ళడం వల్ల ఇబ్బంది పడిందీ..పడుతున్నదీ ఇరిగేషనే కదా.

### ఇరిగేషన్‌పై అనేక పెనాలిటీలు

దేశ వ్యాప్తంగా ప్రత్యేకించి ఇంజనీర్లమీద జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ అనేక సందర్భాల్లో భారీ పెనాలిటీలు విధించింది. అనుమతులు లేని ఇసుక సేకరణ ప్రధాన ఆరోపణలమీదే ఈ ఇబ్బందులు పడ్డారు. ఇందులో కొన్ని ఉదాహరణలను గుర్తు చేసుకుంటే.,2023 లో కర్నాటక నీటిపారుదల శాఖకు ఎన్‌జిటి రూ.50కోట్ల పెనాలిటీ విధించింది. “అడెపడె” “షంబూర్” డ్యాంల ఇసుక అవసరాల్లో అక్రమాలకు పాల్పడినందుకు ఇది జరిగింది.

### తెలంగాణా ప్రభుత్వానికి రూ.25కోట్ల పెనాలిటీ

మానేరు రివర్ నుంచి అక్రమంగా ఇసుకని సేకరించినందుకు గానూ 2024 సంవత్సరంలో ఇదే ఎన్‌జిటి., తెలంగాణా నీటిపారుదలకు అలానే మైనింగ్ శాఖకూ కలిపి మొత్తం రూ.25కోట్ల జరిమానా విధించింది. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్‌కి దీన్ని డిపాజిట్ చేయాలని అందులో సూచించారు.

### ఆంధ్రప్రదేశ్‌కి రూ.100 కోట్లు

ఇదే అక్రమ ఇసుక సేకరణ కేసులో ఎన్‌జిటి బెంచ్.,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇటీవలి కాలంలోనే రూ.100 కోట్ల జరిమానా విధించిన విషయం తెలియంది కాదు. అడ్డగోలు తవ్వకాల నేపథ్యంలో నే ఇదంతా జరిగింది. ఈ కేసులో ట్రిబ్యునల్ కొన్ని సీరియస్ సూచనలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా యదేఛ్చగా సాగే ఇసుక తవ్వకాలను ప్రభుత్వాలు విధిగా నివారించాలని.,ఇది తమ ప్రధాన బాధ్యతగా భావించాలని చెప్పడం కూడా గమనార్హం.

### అధికారులు క్రమశిక్షణ అలవరచుకోవాలి : ఎన్‌జిటి

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రభుత్వ ఇంజనీర్ల ప్రవర్తనా నియమావళిపైనా వ్యాఖ్యానాలు అనేక సందర్భాల్లో చేయడాన్ని మనం చూస్తున్నాం. ఇలాంటి అక్రమ ఇసుక సేకరణ కేసుల్లో ప్రభుత్వ అధికారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వారి కాండక్ట్‌మీద ప్రభుత్వం ఎప్పటికప్పుడు “రివ్యూ” చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా ఆదేశించింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఏక్ట్ 2010 ద్వారా చట్టపరిధిలో ప్రాసిక్యూట్ చేయాల్సిందేనన్నారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇంజనీర్లు ఇవన్నీ పరిగణలోకి తీసుకోవాలి.

# ఇది కారు ప్రభుత్వమా.! కాంగ్రెస్ ప్రభుత్వం..!

మొదటి పేజీ తరువాయి..

ఏర్పాటు చేసింది. కొన్ని చోట్ల ఈ గ్రామసభలు రసాభాసగా మారాయి. మరికొన్ని గ్రామసభలు అధికార పార్టీ టిఆర్ఎస్ పార్టీ మధ్య గొడవలకు తెరలిపినట్లు తెలుస్తోంది. కొన్ని వార్డు సభలో ఏకంగా టిఆర్ఎస్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి దానిపైన ప్రస్తుత ప్రభుత్వ ఫ్లెక్సీని ఏర్పాటు చేయడంతో అక్కడికి వచ్చిన ప్రజలంతా ఆశ్చర్యపోయారు. అసలు మనం టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నామా లేక కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నామా అనే గందరగోళం వారిలో నెలకొంది. ఇది చూసిన అధికార పార్టీ కార్యకర్తలు సదరు కార్పొరేటర్ చేసిన పనిని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఏం సాధించారని ప్రజలకు ఏ మేలులు చేశారని ఇచ్చిన హామీల ఊసులేకుండా మరల ఎందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. అంటూ కొన్ని చోట్ల ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులపై ప్రశ్నల జల్లు కురిపించారు. ప్రభుత్వం చెప్పిన విధంగానే అధికారులు గ్రామ సభలను అటహాసంగా ఏర్పాటు చేసి ప్రజలు వచ్చినా రాకపోయినా తమకు తామే ప్రభుత్వ సందేశాన్ని చదివి మమ అనిపించినట్లు తెలుస్తోంది...

### వివాదాలకు కారణమైన వార్డు సభ్యులు

జిల్లా వ్యాప్తంగా గురువారం జరిగిన గ్రామ వార్డు సభలు కొన్నిచోట్ల వివాదాలకు కారణమైనట్లు తెలుస్తోంది. అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు కాకుండా వారికి బదులు కుటుంబ సభ్యులు గ్రామ సభలకు హాజరు కావడం వేదికపై కూర్చుని మాట్లాడటం చూసిన వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తమ సమస్యలు ఎవరికి తెలియజేయాలి... తాము ఎవరికి ఓటు వేసి గెలిపించామని అసలు వారు కాకుండా వారి కుటుంబ సభ్యులకు తాము సమస్యలను ఎలా విన్నవించుకుంటామంటూ కొంతమంది కార్పొరేటర్లు సర్పంచ్ల తీరును ఎండగట్టారు. ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, ఉచిత విద్యుత్ తదితర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. కానీ వాటికి సరైన సమాధానాలు ఎవరు చెప్తారు... అంటూ గతంలో ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజాపాలన సభలు ఏర్పాటు చేసి తమ వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారని వాటికి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని మరలా దరఖాస్తు చేసుకుంటే తమకు ఆ పథకాలు వర్తిస్తాయా అంటూ ప్రజలు అధికారులను నిలదీశారు. కొన్నిచోట్ల ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అని ప్రసంగం మొదలుపెట్టగానే దానిని ప్రజలు అడ్డుకొని ఏం సంక్షేమం చేశారని చదువుతారంటూ నిలదీయడంతో అధికార పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజల మధ్య వాగ్వాదం నెలకొన్నట్లు తెలుస్తోంది. గ్రామ సభలు నిర్వహించి ప్రజలను ఇంకెన్నాళ్లు మోసం చేస్తారంటూ పలు ప్రజాసంఘాలు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కార్పొరేటర్లకు బదులు కుటుంబ సభ్యులు హాజరు...

కొత్తగూడెం కార్పొరేషన్ లో జరిగిన వార్డు సభల్లో కొంతమంది కార్పొరేటర్లు హాజరు కాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఈ సభలకు హాజరు కావడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అధికారంలో ఉన్న కార్పొరేటర్లకు తాము వినతిపత్రాలు ఇవ్వాలని అనుకున్నామని వారు కాకుండా వారి కుటుంబ సభ్యులకి ఇస్తే తమ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి అంటూ నిలదీస్తున్నారు. 39వ డివిషన్లో కార్పొరేటర్ సమావేశానికి హాజరు కాకపోవడంతో అతని తల్లి ఈ సమావేశంలో పాల్గొనడంపై ప్రజలు నిరసన తెలిపారు. అదే విధంగా వారి ఇంటి వద్ద సమావేశం ఏర్పాటు చేయగా టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన కార్పొరేటర్ ఆ పార్టీ బ్యానర్ను ఏర్పాటు చేసుకోగా అధికారులు హడావిడిగా వచ్చి ఆ బ్యానర్ పై ప్రస్తుత అధికార పార్టీ బ్యానర్ను ఏర్పాటు చేసి గ్రామ సభను మొదలుపెట్టేశారు ఇది చూసిన వారంతా నిరసన తెలుపగలరు వెంటనే వారు తీరుకొని వెనక వైపు ఉన్న టిఆర్ఎస్ పార్టీ బ్యానర్ను తొలగించి తర్వాత కాంగ్రెస్ బ్యానర్ను ఏర్పాటు చేసి సభను కొనసాగించారు ఇలా చాలాచోట్ల ప్రజలు అధికారుల తీరును ఎండగట్టారు ప్రజాప్రతినిధులు అందుబాటులో లేకపోవడంపై నిరసనలు తెలిపారు.

### గ్రామ సభలో టిఆర్ఎస్ బ్యానర్ పై కాంగ్రెస్ ఫ్లెక్సీలు

పాల్వంచలో 39వ వార్డులో జరిగిన ప్రజా పాలన కార్యక్రమం ఇప్పుడు వివాదానికి దారితీసింది. వార్డు కార్పొరేటర్ లేకుండానే, ఆయన తల్లితో కార్యక్రమం నిర్వహించడంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పాల్వంచ పట్టణంలోని 39వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు సేవలు అందించే ఈ కీలక కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గైర్హాజరులో, ఆయన స్థానంలో కుటుంబ సభ్యురాలు అయిన తల్లితో కార్యక్రమం నిర్వహించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. “కార్పొరేటర్ అవసరం లేదా?“, “ప్రజా ప్రతినిధి స్థానంలో కుటుంబ సభ్యులు వస్తారా?“, అంటూ స్థానిక ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రతినిధి బాధ్యతలను ఇతరులకు అప్పగించడం సరైన పద్ధతి కాదని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. “మా సమస్యలు చెప్పాల్సింది కార్పొరేటర్‌కి.. ఆయన లేకుండా ఆయన తల్లి ఎలా కార్యక్రమం నిర్వహిస్తారు? ఇది సరైంది కాదు.“ అయితే ఈ విషయంపై అధికార వర్గాలు మాత్రం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. అత్యవసర పరిస్థితుల వల్లే ఇలా జరిగిందా? లేక ఇది కొత్త పద్ధతికి నాంది కాబోతుందా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మొత్తానికి పాల్వంచ 39వ వార్డులో జరిగిన ఈ ఘటన రాజకీయంగా దుమారం రేపుతోంది. ప్రజాప్రతినిధి లేకుండా కుటుంబ సభ్యులతో కార్యక్రమం నిర్వహించడం ఎంతవరకు సమంజసం అన్నదానిపై చర్చ కొనసాగుతోంది.



# మణుగూరు ఏరియాలో మైన్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 03:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని అన్ని మైన్స్ లల్లో మైన్స్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అధికారులు శుక్రవారం ఫిట్నెస్ లేని సాని డంపర్లను నిలిపివేసినట్లు, పీకే ఓసి సెక్షన్2 లో పనిచేస్తున్న విపిఆర్ దుర్గ (డీఐఎంపీఎల్) ఓబీ కంపెనీలో ఆదివారం జరిగిన ప్రమాద సంఘటన నేపథ్యంలో డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ దిలీప్ కుమార్ రక్షణ తనిఖీ చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఈ తనిఖీలలో లో గుర్తించిన ఫిట్నెస్ సర్టిఫికేట్ తో పాటు అవసరమైన అనుమతులు లేని సుమారు వందకి పైగా సానీ డంపర్లను నిలిపివేసినట్లు, సెకండ్ షిఫ్ట్ బ్లాస్టింగ్ తర్వాత మొత్తం వాహనాల్లో కేవలం ముప్పై ఐదు భారీ డంపర్ లకే ఫిట్నెస్ అనుమతులు ఉన్నట్లు గుర్తించిన్నట్లు తెలిసింది. మిగిలిన ఫిట్నెస్ లేని వాహనాల పనులను పూర్తిగా పార్కింగ్ యార్డ్కే పరిమితం అయ్యేలా నిలిపివేసినట్లు తెలిసింది. ఇటీవల పీ కే ఓసీ2 లో జరిగిన ప్రమాదంలో ఒక ఓబి వర్కర్ చనిపోయిన నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు, ప్రమాద సంఘటనలు పునారవృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అనుక్షణం కార్మికులను సూపర్వైజర్లను అప్రమత్తం చేయాలని , వ్యక్తిగత రక్షణ పరికరాల ధరింపు, పని స్థలాలలో రక్షణ చర్యలు,హాల్ రోడ్స్, లైటింగ్, వాటర్ స్ప్రేయింగ్ తదితర అంశాలలో ప్రమాదాలు నివారణకు చేపట్టవలసిన రక్షణ చర్యలకు సంబంధించి తగు సూచనలతో కూడిన ఆదేశాలు ఓబి యాజమాన్యానికి జారీ చేసినట్లు తెలిసింది, అలాగే పర్యవేక్షణకు సంబంధించి సింగరేణి యాజమాన్యానికి కూడా తగు ఆదేశాలు అనగా కోల్ మైన్స్ రెగ్యులేషన్ (సిఎంఆర్ 2017) నిబంధనల ప్రకారం రక్షణ సూత్రాలు పాటించాలని ప్రతిరోజు క్రమం తప్పకుండా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ (యస్ యం పి) స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (యస్ ఓ పి) ప్రకారం గనిలో పనిలో గ్యారేజీలో అట్టి ఆదేశాలు అమలు చేయాలని లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

# రక్తదానంతోనే నిజమైన నివాళి

**శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వంద మందికి పైగా రక్తదానం**

**కాటారం మండలంలో వెల్లువెత్తిన దాతృత్వం**

**రక్తదాన శిబిరానికి విశేష స్పందన...**

**కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకుని కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. శివాజీ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవలో భాగంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో కాటారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పెద్దలు, ఉత్సాహవంతులైన యువకులు, వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 100 మందికి పైగా రక్తదానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం మించినది లేదని, శివాజీ మహారాజ్ వర్ధంతి రోజున ఇంతమంది యువత ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు, వైద్య సిబ్బందికి మరియు ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పంతకాని సడవలి, కొట్టే సతీష్, శంకరయ్య, గంట దేవదాస్, మానేం రాజబాబు, సూర్యనారాయణ, మార్క రాము గౌడ్, సురేష్ రావు, రాజశేఖర్, అంజయ్య, మహేష్,పవిత్రం శ్రీనివాస్, జక్కు శ్రవణ్, సంజీవ్,మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు

*తల్లాడ, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

వైద్యవృత్తితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్స హిస్తున్న ఖమ్మం



శ్రీచక్ర హాస్పటల్ ఎండి. భాస్కర్‌రెడ్డి, శ్రీగర్భ హస్పటల్ వైద్యురాలు డాక్టర్ సుజాతలను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ సన్మానించారు. కుర్నవల్లిలో నిర్వహించిన కబడ్డీ పోటీలకు ప్రథమ బహుమతినందించడంతో పాటు ముగింపు రోజు క్రీడల్లో పాల్గొని, ఆటలను ప్రోత్స హించినందుకు గాను కమిటి నిర్వాహకుల సమక్షంలో వారు వారిని సన్మానించి, భవిష్యత్తులో కూడా కబడ్డీ ఆటను ప్రోత్స హించాలని కోరారు.

## వీరవెల్లి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

*కూసుమంచి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) :*

కూసుమంచి గ్రామానికి చెందిన వీరవెల్లి నాగేశ్వరరావు దశదిన



కార్యక్రమం శనివారం జరగనున్ననేపథ్యంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం నాగేశ్వరరావు నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ దుఃఖ సమయంలో వారికి ధైర్యం చెప్పి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కొంతసేపు అక్కడ గడిపిన ఆయన, కుటుంబ సభ్యులకు తన అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పెరికసింగారం మాజీ ఎంపీటీసీ మోదుగు వీరభద్రం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.

## అంగన్వాడి భవనానికి పర్సా సోదరులు స్థలం వితరన

*కారేపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

సింగరేణి మండలం పేరుపల్లి గ్రామపంచాయతీలో అంగన్వాడి భవన నిర్మాణానికి ఈ గ్రామానికి చెందిన పర్సా సోదరులు పరస సూర్య ప్రకాష్ రావు ఛాయాదేవిలా జ్ఞాపకార్థం స్థలాన్ని వితరణగా అందజేశారు. పర్సా కుటుంబానికి చెందిన 4 కుంటల స్థలాన్ని గురువారం పంచాయతీ సర్పంచ్, పాలక వర్గం గ్రామ పెద్దలు ఆలయ కమిటీ చైర్మన్ సమక్షం లో పంచాయతీ పాలక వర్గానికి దాన పత్రం అందజేశారు. ఈ సందర్భం గా సర్పంచ్ పాలకవర్గ సభ్యులు పర్సా వెంకట సీతారామారావు ,రాధాకిషన్ రావు, హేమచంద్రరావు, సత్యసాయి(లేట్), రాఘవేందర్ రావు, శేషగిరి రావు, భార్గవ్, ప్రకాష్ దత్తు, లను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దంపతులు బానోత్ పద్మావతి వీరభద్రు ,ఉప సర్పంచ్ మల్లెల పావనిగురవమ్మ తల్లి ఆలయ చైర్మెన్ కంచర్ల శ్రీనివాసరెడ్డి పూజారి శ్రీను 4 వ వార్డు మెంబర్ కొప్పుల మమత గ7 వ వార్డు మెంబర్ ధరావత్ లక్ష్మణ్ , గ్రామపెద్దలు సత్తి రెడ్డి , బుడిగ సత్యనారాయణ, పులకాని శ్రీనివాసరెడ్డి, గణపారపు లక్ష్మీనారాయణ, బండారి నాగేష్, నరసింహారావు, బద్రి యాదవ్, తావుర్య, మంగ్లు, వీరు, శ్రీను పాల్గొన్నారు.



## వడదెబ్బకు గురై వృద్ధుడు మృతి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని ము గ్రామానికి చెందిన గోద బాబురావు (72) అనే వృద్ధుడు వడదెబ్బకు గురై శుక్రవారం మృతి చెందాడు మృతుడు బాబురావు గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామసభలకు హాజరై వడదెబ్బకు గురయ్యాడు దీంతో అతనికి వాంతులు విరోచనాలు అవడంతో సమీప దుమ్ముగూడెం పిహెచ్సికి వెళ్లి చికిత్సలు చేయించుకున్నాడు అతని ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో వైద్య సిబ్బంది భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాబురావు శుక్రవారం మృతి చెందాడు

## 3ఇసుక టిప్పర్ లను సీజ్ చేసిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్...

### బేతుపల్లి కి చెందిన 8 మందిపై కేసు నమోదు....

*సత్తుపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

ఇసుక అనుమతులు లేకుండా అంత రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న మూడు టిప్పర్లను తెలంగాణవిజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ యూనిట్ శాఖ దాడి చేసి సీజ్ చేసింది. సత్తుపల్లి మండలం



నారాయణపురం గ్రామం సమీపంలో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా గ్యాంగ్ ముఠా నిల్వ ఉంచి అక్రమ వ్యాపారం చేస్తుందని విశ్వసనీయ సమాచారం మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శుక్రవారం దాడి చేసి పట్టుకున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణా ఈస్ట్ గోదావరి జిల్లా కొవ్వూరు ఇసుక ర్యాంప్ నుండి తెలంగాణలోకి అక్రమంగా తరలిస్తున్నట్లు వారు కనుగొన్నారు. బేతుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తుండగా ఈ గ్రామానికి చెందిన 8 మంది డ్రైవర్ల పై సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు వారు పత్రికలకు విడుదల చేశారు. పట్టుబడ్డ మూడు టిప్పర్లలో 100 మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నట్లు, ఈ ఇసుక అక్రమ వ్యాపారం గత ఆరు నెలలుగా నడుస్తున్నట్లుగా ప్రాథమిక విచారణలో తేలిందని వారు తెలిపారు.

## అనుమానస్పదంగా ఎనిమిది ఈత చెట్లు దగ్ధం

*ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 3:*

న్యూ లక్ష్మీపురం గ్రామంలో అనుమానాస్పద ఘటన చోటుచేసుకుంది. కల్లు గీత కార్మికుడు అల్లాడి ప్రసాద్‌కు చెందిన 8 ఈత చెట్లకు నిప్పంటించడంతో పచ్చని చెట్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటన ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేక ప్రమాదవశాత్తు చెట్లు కాలిపోయాయా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. కల్లు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ప్రసాద్ కుటుంబానికి ఇది తీవ్ర ఆర్థిక దెబ్బగా మారింది. బాధితుడు దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరగా, స్థానిక సంఘ నాయకులు కూడా ఈ చర్యను ఖండించారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## విద్యుత్ షాక్ గురై యువకుడికి తీవ్ర గాయాలు.

*పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 03.*

విద్యుత్ షాక్ గురై యువకునికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ మేరకు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు కి చెందిన ఇమ్రాన్ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో చికెన్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇటీవల వీచిన గాలి దుమారానికి విద్యుత్ అంతరాయం



జరగడంతో విద్యుత్ వైర్లు సరి చేసే క్రమంలో విద్యుత్ షాక్ గురై స్పృహ కోల్పోయాడు. స్పందించిన స్థానికులు 108 వాహనం సమాచారం అందించగా వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి అనంతరం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




## ఇసుక లారీ సీజ్

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణకు



ఇసుక తోలుతున్న లారీని దమ్మపేట పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సీజ్ చేసిన లారీ వివరాలను మీడియాకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుక్కునూరు నుండి తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకుండా మండల పరిధిలోని గంగుల గూడెం గ్రామం వద్ద ఇసుక పోసి వెళ్లిపోయే క్రమంలో నమ్మదగిన సమాచారంతో పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి ఇసుకపోసిన లారీని, అక్కడ పోసిన ఇసుకను సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం దమ్మపేట తాసిల్దార్ కి అప్పగించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమ ఇసుక తోలకాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి హెచ్చరించారు.

## భార్యతో చాటింగ్ చేస్తున్నాడని.. ఉప సర్పంచ్ ఘాతుకం

*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త*

తన భార్యతో చాటింగ్ చేస్తున్నాడనే అనుమానంతో ఓ గ్రామ ఉపసర్పంచ్ మరో యువకునిపై కత్తితో దాడి చేసి గాయపర్చిన ఘటన ఖమ్మం జిల్లాలో కలకలం రేపింది. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు ఉపసర్పంచ్ గా పనిచేస్తున్న కుక్క మున్నేష్ (44) అదే గ్రామానికి చెందిన సంపటి శివ (24) పక్క పక్క ఇళ్లల్లోనే నివాసముంటుంటారు. అయితే శివ తన భార్యతో చాటింగ్ చేస్తున్నాడనే అనుమానాన్ని ఉప సర్పంచ్ మున్నేష్ పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం మధ్యాహ్నం శివ తల్లంపాడు గ్రామ వద్ద ట్రాక్టర్ తో మట్టి తోలుతుండగా, మున్నేష్ అతని వద్దకు వెళ్లి తన వాహనంపై ఎక్కించుకున్నాడు. ఆ తర్వాత ఆరెకోడు తండావైపు తీసుకువెళ్ల శివపై మున్నేష్ కత్తితో దాడికి దిగాడు. ఈ ఘటనలో శివ మెడ, చేతికి గాయాలయ్యాయి. అయితే అనూహ్య ఘటనతో అప్రమత్తమైన మున్నేష్ దాడి నుంచి చాకచక్యంగా తప్పించుకున్న శివ 108కు కాల్ చేయగా, ఓ ప్రయివేట్ ఆసుపత్రికి చికిత్స కోసం అతన్ని తరలించారు. ఘటనానంతరం ఉప సర్పంచ్ మున్నేష్ దంపతులు గ్రామం నుంచి పరారీ అయినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హెవీ వాటర్ ప్లాంట్ ఉద్యోగి ఆత్మహత్య

*అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 03;*




అశ్వాపురం మండలంలోని భారజల కర్మాగారం ఉద్యోగి ములుకూరి వెంకటరెడ్డి తన యొక్క క్వార్టర్ లో గురువారం రాత్రి సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మరణించినాడు. కుటుంబ సభ్యులు ఎవరు ఇంటిలో లేని సందర్భంలో ఈ ఘటనకు పాల్పడ్డాడు. దీనికి అతని యొక్క ఆరోగ్య సమస్యలే కారణమని అతని తోడల్లుడు కె.ప్రతాపరెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# 9వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు




**సారపాక,ప్రభాతవార్త:** ఐటిసిలో కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగే వరకు దీక్షలు సాధిస్తామని కొనసాగిస్తామని కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ స్పష్టం చేసింది. కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం 9వ రోజుకు రిలే నిరాహార దీక్షలు చేరాయి. కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కోకన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎండీ యాకూబ్పేషాల ఆధ్వర్యంలో 9వ రోజుకు చేరుకోవడంతో దీక్షల్లో తేజావత్ నరేష్, కట్టా విశ్వేశ్వరరావు, నర్సింహారావు, ఆంబోతు సురేష్, కుందూరు వెంకటేశ్వరరెడ్డి, కాటం పాపిరెడ్డిలు పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పంద కాలం గడువు పూర్తయి నాలుగు రోజులు కావస్తున్నా ఆ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, 14వ వేతన ఒప్పందాన్ని కాంట్రాక్టు కార్మికులతో కలిసి చేయాలని కోరారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఐటీసీ యాజమాన్యం చొరవ చూపించాలని, చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు రామిశెట్టి లక్ష్మి ృ, చుక్కపల్లి బాలాజీ, దాసరి ప్రశాంత్నాయుడు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.




# రహదారులన్నీ సిసి రహదారులుగా మారుస్తాం

## - సర్పంచ్ మందా నాగరాజు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గం పహాడ్ గ్రామపంచాయతీలో రహదారులన్నీ సీసీ రహదారులుగా మారుస్తాం అని సర్పంచ్ మందా నాగరాజు అన్నారు.బూర్గంపహాడ్ పంచాయితీ పరిధిలోని గౌతంపురం ఎస్సీ కాలనీలో రూ 8.5లక్షల వి బి జి రామ్ జి నిధులతో నిర్మిస్తున్న సీసీ రహదారి పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారంతో బూర్గంపహాడ్ పంచాయితీలో మట్టిరోడ్డు అనేది కనపడకుండా సిసి రహదారులు గా మారుస్తామని, పక్కా డ్రైనేజీలను నిర్మిస్తామని అన్నారు. పరిశుభ్రత పారిశుధ్యం విషయంలో రాజీ పడేది లేదని పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందజేసేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శనగ కిరణ్, స్థానికులు పాల్గొన్నారు.

# అటవీ ఉత్పత్తులు పరిశీలించిన గ్రూప్ వన్ శిక్షణా డిప్యూటీ కలెక్టర్లు




**భద్రాచలం, ప్రభాతవార్త :**

గ్రూప్ వన్ శిక్షణా డిప్యూటీ కలెక్టర్లు శిక్షణలో భాగంగా ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలు గురించి వివరాల సేకరణతో పాటు ఎంఎస్ ఎం ఈ గ్రూప్ యూనిట్ మహిళలు తయారు చేస్తున్న సబ్బులు షాంపూలు యూనిట్ పరిశీలించి అనంతరం జిసిసి గోడౌన్ పరిశీలించి ఆదివాసి గిరిజనుల నుండి సేకరిస్తున్న అటవీ ఉత్పత్తుల వివరాలు సబ్బులు షాంపూలు తయారీ విధానము అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రగిరి మార్ట్ ను సందర్శించి ఎస్ హెచ్ జి, ఎం ఎస్ ఎం ఈ యూనిట్ గిరిజన మహిళలు తయారుచేసిన ఇప్పపువ్వు లడ్డులు, మిల్లెట్ బిస్కెట్లు, ఆర్గానిక్ నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి వారి మనసులోని భావాలను తెలియ చేసినట్లు ఐటీడీఏ పీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, జేడీఎం హరికృష్ణ, భద్రగిరి మార్ట్ మేనేజర్ భార్గవి మరియు సిబ్బంది కళ్యాణ్, సాయి చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి సాంప్రదాయ జాతరలో ఎమ్మెల్యే పూజలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :





దుమ్ముగూడెం మండలంలోని పెద్ద బండి రేవు గ్రామంలో ఆదివాసి ప్రజల సాంప్రదాయ జాతరలైన వన పోతురాజు నాగులమ్మ తల్లి జల సింగరాజు జాతరలకు భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన సాంప్రదాయ నృత్యాలు తో ప్రజలు స్వాగతం పలికారు ఈ సందర్భంగా జాతరలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు అలాగే గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు పూజారులు పూనెం వెంకటేశ్వర్లు సోయం శంకర్ చింతం నాగేశ్వరరావు పూనెం రాజబాబు సోయం రాంబాబు మార్కెట్కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆదివాసీ నాయకుడు ముర్రం వీరభద్రం తెల్లం హరి కృష్ణ ఉప సర్పంచ్ వాగే శ్రీధర్ మాజీ ఎంపిటిసి తెల్లం భీమరాజు వార్డు సభ్యుడు సవలం భద్రయ్య పూనెం కవిత సోయం రమాదేవి శ్యామల మున్నమ్మ పూనెం కుమారి పలువురు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రార్థనలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



గుడ్ ఫ్రైడే సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు చర్చిల్లో శుక్రవారం క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారుయేసు క్రీస్తు త్యాగం ధైర్యం గుర్తు చేసుకున్నారు కెయిన్ పేట సిఎస్ఐ చర్చిలో సిపిఎం పార్టీ నాయకుడు ఎలమంచి వంశీకృష్ణ ప్రార్థనలో పాల్గొనియేసు ప్రభు ప్రేమ కృప కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని శాంతి కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ దయ సోదరభావం ఇప్పటికీ ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు యేసు క్రీస్తు త్యాగాలకు జ్ఞాపకంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదర సోదరీమణులందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు ఈ ప్రార్థనలో సి ఎస్ ఐ చర్చి పాస్టర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ జీవనోపాధి మెరుగుదలపై అవగాహన

## - అవగాహన సదస్సులో పాల్గొన్న సర్ఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రావు





**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం గౌరవరం గ్రామ పంచాయతీ గౌరవరం గ్రామం నందు సెర్ప్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ సమ్మిళిత జీవనోపాదుల కార్యక్రమం లో బాగంగా అత్యంత నిరుపేదలను గుర్తింపు కార్యక్రమం గ్రామ సమావేశం శుక్రవారం జరిగింది ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ పి రవీంద్రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులకు గ్రామీణ జీవనోపాదుల మెరుగు పరుచుటకు కుటుంబాల ఆదాయాల అభివృద్ధి సాధించుటకు గ్రామస్తుల ఆరోగ్యం విద్యాభివృద్ధి సాధించుట గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ డి పి ఎం సమ్మక్క గ్రామ సర్పంచ్ శ్యామల రవి వర్మ దుమ్ముగూడెం ఏపిఎం జగదీష్ సి సి నరసింహారావు సి ఆర్ పి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందించుతాయి

## - అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పాదెం వీరయ్య





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు కొనసాగుతున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ జయరాజు ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య శుక్రవారం క్రికెట్ పోటీలను తిలకించారుఈ సందర్భంగా ఆయన ఆటగాళ్లను పరిచయం చేసుకుని వారితో మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందించుతాయని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు ప్రోత్స హించారుక్రీడలు యువతలో క్రమశిక్షణ ఐక్యత నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఇలాంటి క్రీడా కార్యక్రమాలు గ్రామీణ యువత ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారుఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచనేని వినీల్ తెల్లం హరికృష్ణ సర్పంచ్ జయరాజు సందీప్ రెడ్డి సిద్ది ప్రవీణ్ రాంకుమార్ భద్రాచలం నాయకులు వాసిరెడ్డి సాంబశివరావుతదితర నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు.చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు.

**ఏన్కూరు,ఏప్రిల్ 03, ప్రభాత వార్త :**

క్రైస్తవ సోదరులకు అత్యంత పవిత్ర మైన వాటిలో గుడ్ ఫ్రైడే ఒకటి.పాపుల ను ద్వేషించకు..పాపాలను ద్వేషించు అన్న ప్రేమ మూర్తి ఏసుక్రీస్తు సిలువ వే సిన రోజు ఇది.తమ జీవిత నావను నడిపించే ఏసు ప్రభు రక్తపుధారల మధ్య ముళ్ల కంచల భారంతో సిలువ వేయబడ్డారని క్రైస్తవులంతా దుఃఖ సాగరం లో మునిగి పోయే రోజు గుడ్ ఫ్రైడే. ఏన్కూరు మండల వ్యాప్తంగా వివిధ చ ర్చలలో..ప్రార్థన మందిరాలలో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవసోదరులు..మ త బోధకులు..పెద్దలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఉదయం నుండి సాయం త్రం వరకు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం ఏసుక్రీస్తు మానవాళి పాప ప్రక్షాళనకై సిలువపై చంప బడి నరోజును క్రైస్తవ సోదరులంతా గుడ్ ఫ్రైడే గా ఆదరిస్తారు.ఈ సందర్భంగా రోమన్ చక్రవర్తులు ఏసుక్రీస్తును విచారించి..సిలువపై శిక్షను అమలుచేస్తూ కొట్టుకుంటూ ప్రదర్శనగా తీసుకువెళ్లారని..సజీవ పాత్రల్లో క్రైస్తవులు తయా రు చేసిన సిలువను భుజంపై పెట్టుకుని క్రైస్తవ సోదరులు..మత బోధకులు.. పెద్దలు..ఏసుక్రీస్తు నామస్మరణతో సిలువను మోసుకుంటూ ఏసుక్రీస్తు ప్రార్థన లతో పురవీధులలో..ఊరేగింపుగా వివిధ వేష ధారణలో ప్రదర్శన నిర్వహిం చారు.ఏసుక్రీస్తు పడిన కష్టాలను చూపిస్తూ..భక్తులు సిలువ మోస్తూ కార్యక్ర మము సాగించారు.భటులు క్రీస్తు వేషధారణలో ఉన్న భక్తుల్ని కొరడాలతో కొ ట్టుకుంటూ వెళ్లే దృశ్యాన్ని చూసి పలువురు కంటతడి పెట్టుకున్నారు.ఏన్కూ రు..తిమ్మరావుపేట.. జన్నారం..తూతక్కలింగన్న పేట..కేసుపల్లి..శ్రీరామగిరి.. ఆరికాయలపాడు..బ ఎరదరాఘవపురం.. రేపల్లెవాడ.. నాచారం తదితర గ్రా మాలలో ఉన్న చర్చిలలో గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని క్రైస్తవ సోదరులు ఘనం గా జరుపుకున్నారు..మండల కేంద్రంలో పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు పాల్గొ ని మండల కేంద్రమైన ఏనుకూరు గ్రామ సమీపంలోని నాగార్జున సాగర్ బ్రిడ్జి నుంచి జాతీయ రహదారిపై సిలువ మోసుకుంటూ ప్రదర్శన చేసుకుంటూ..గీ తాలు ఆలపిస్తూ ఇందిరానగర్ కాలనీలోని గుడ్ న్యూస్ పాఠశాల ఆవరణ ప్రాంతంలో ఉన్న చర్చికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.క్రైస్తవ సోదరు లు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ 40 రోజులు పాటు నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేసిన క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తు దీక్షను విరమించి లోక రక్షకుడు అయినా ఏసుప్రభును ప్రార్థించుకొని ఒకరి కొ కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈసందర్భంగా ప్రత్యేక సందేశకులు మా ట్లాడుతూ..ఏసుక్రీస్తు సిలువ యాత్ర యాగంతోనే మానవాళికి పాప విముక్తి కలిగిందని అన్నారు.ఎంతో అద్భుతంగా జరుపుకుంటున్నగుడ్ ఫ్రైడే ద్వారా ఏసుక్రీస్తు శిలువపై పలికిన ఏడుమాటల ద్వారా క్షమాగుణం. .బాధ్యత..ప్రేమ పాపపు ఒప్పులు..దయా గుణాలను అలవర్చుకోవాలని అన్నారు.పాపుల కోసమే ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి..సిలువలో రక్తం చిందించి..ప్రాణాల ను అర్పించినట్లు తెలిపారు.పాపపు జీవితాన్ని వదిలి ఏసుక్రీస్తు చూపిన మా ర్గంలో నడిచి పరలోకం చేరాలని బోధించారు.జనావళిని ఉద్ధరించేందుకే భూ మిపై అవతరించి సర్వ మానవాళి కోసం రక్తం చిందించిన మానవతా మూర్తి ఏసుక్రీస్తు అని అన్నారు.ఏసుక్రీస్తు మానవాళిపై చూపించిన ప్రేమ ఎంతో గొ ప్పదని..విశ్వ మానవాళి శ్రేయస్సు కోసం ఏసుక్రీస్తు తన ప్రాణాన్ని త్యాగం చే శాడని తెలిపారు.ఏసుక్రీస్తు పాపుల కోసం ప్రాణ త్యాగం చేసి..సిలువపై వేలా డారని తెలిపారు.ఏసుక్రీస్తు సందేశాన్ని వినిపించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం జనులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు..సోదరమణులు..మత పెద్దలు..చర్చి ఫాదర్స్..పాలు గొన్నారు.



## మంచి ఆశయాలతో ముందుకు సాగుతున్న సర్పంచ్

**కారేపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సర్పంచిగా ఎన్నికైన తర్వాత మంచి ఆశయాలతో ముందుకు సాగుతున్న యువ సర్పంచ్ ఎంతోమంది యువ నేతలకు మార్గదర్శకుడు అవుతున్నాడు. వివరా ల్లోకెళ్తేసింగరేణి మండలం,అప్పాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మృదు స్వభావి ఇంజనీరింగ్ చదివిన,విద్యావేత్త,దండు ప్రవీణ్ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించారు. గ్రామ అభివృద్ధి కాకుండా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు చేయూతనిస్తున్నాడు. మంచి మనసుతో మానవత్వ దృక్పథంతో అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో కుటుంబ సభ్యులకు ఆడబిడ్డ జన్మిస్తే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని,సుకృతి నిధి పథకం కింద పోస్ట్ ఆఫీసులో అకౌంట్ ప్రారంభించి సుకన్య సమృద్ధి యోజన పథకంలో 5016/ రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి,ఖాతాలో జమ చేయడం జరుగుతుంది.అదేవిధంగా సంత్వన నిధి పథకం కింద కుటుంబంలో ఏ వ్యక్తి అయినా మరణించినచో వారి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5000/ రూపాయలు ఆర్థిక సహాయాన్ని వెంటనే ఆ కుటుంబానికి అందించడం జరిగింది. ఈ రెండు పథకాలు సర్పంచ్ ప్రమాణస్వీకారం చేసిన దగ్గర నుండి అమలు చేస్తున్నారు భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో పథకాలు చేస్తానని సర్పంచ్ దండు ప్రవీణ్ తెలిపారు. ఈ సేవ కార్యక్రమాలను అందు కున్న ప్రజలు భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని, గొప్ప స్థాయి లోకి వెళ్లాలని గ్రామ పంచా యతీ ప్రజలు ఆకాంక్షి స్తున్నారు.







## పసుపు కుంకుమలు సమర్పణతో గురవమ్మ జాతర ప్రారంభం

**కారేపల్లి: ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో గల అతి పెద్దదైన గురవమ్మ జాతరకు సంబంధించి గురువారం రాత్రి పరసా దంపతులచే అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించడంతో జాతర ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పరస రాధా కిషన్ రావు లక్ష్మి ॥. పర్స రాఘవేంద్రరావు అనురాధ దంపతులు పరస భార్గవ కృష్ణ సాయి కృష్ణ పరస ప్రకాష్ దత్తు పరస గురు చరణ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పసుపు కుంకుమ వస్త్రాలు సమర్పించారు రెండవ రోజు అయినా శుక్రవారం అమ్మవారికి జల బిందెలు కార్యక్రమం నిర్వహించారు.శనివారం అమ్మవారి ఊరేగింపు కళ్యాణం, ఆదివారం పూల కప్పర, సోమవారం గ్రామ ప్రభలు మంగళవారం అమ్మవారికి బోనాల సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.వారం రోజులపాటు జరిగే ఈ జాతర మహోత్సవంలో భక్తులందరూ విశేషంగా పాల్గొని గురమ్మ తల్లి అనుగ్రహానికి పాత్రులై,ఆశీస్సులు అందుకొని,కృతార్థులు కావలసిందని దేవస్థాన కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి భానోత్ వీరభద్రం కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## లింగన్నపాలెంలో గుడ్ ఫ్రైడే వేడుకలు

**వైరా రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

వైరా మండలం లో దాచాపురం లింగన్నపాలెం గ్రామం నందు ఆర్.సి.యం చర్చ్ సంఘంలో జరిగిన గుడ్ ఫ్రైడే సందర్భంగా జరిగిన సిలువ మార్గం కార్యక్రమంలో లింగన్నపాలెం గ్రామ సర్పంచ్ చెంగల పరుశురాం పాల్గొనిప్రజలందం^హమతసామరస్యం తోమెలగాలనిసోద రుభా వంతో ఉండాలని సాటి మనిషితో ప్రేమ పూర్వకంగా ఉండాలని అన్నారు సిలువను మోసి క్రైస్తవులందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ జయరాజు సంఘ పెద్దలు ప్రజలు పాల్గొనిగుడ్ఫ్రైడేనుఆనందోత్స వాలతో జరుపుకున్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన వైరా ఎస్సై పుష్పాల రామారావు.

### చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సోషల్ సర్వీస్ మ్యాన్ లతీఫ్ ని అభినందించిన గ్రామస్తులు

**వైరా రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

వైరా మండల కేంద్రంలో కేజీ సిరిపురం గ్రామంలో బస్టాండ్ సమీపంలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు సోషల్ సర్వీస్ మ్యాన్ లతీఫ్ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకుచలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య



అతిథులుగా హాజరైన వైరా ఎస్సై పుష్పల రామారావు,గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం వైరా ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ సోషల్ సర్వీస్ మ్యాన్ లతీఫ్ ని అభినందిస్తూ గ్రామంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నారు ఇలానే సేవా కార్యక్రమాలు చేస్తూ ఉండాలని కోరారు.వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ప్రస్తుతం ఎండలు అత్యధికంగా ఉండటంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని చెప్పారు.ప్రజలు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయడానికి దాతలు కూడా ముందుకు రావాలి గ్రామంలో యువత కూడా జాగ్రత్తలు తీసుకుంటూ సేవా కార్యక్రమంలో ముందు ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, ఐనాల సైదులు,ఉప సర్పంచ్ జంగా పుష్పావతి, వాకదాని శ్రీనివాసరావు, షేక్ సైదా, దుప్పటి కృష్ణారావు, హిమాం పాషా, మోలాలి,తాటి వెంకటేశ్వర్లు,షేక్ జమీల్,నార పోగు తిరుపతిరావు,బొడ్డు హుస్సేన్,హరీష్ ,అశోక్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**వైరా రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

వైరా మండలం కే జి సిరిపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు కోరాకుల గోపాలకృష్ణ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు ఇందిరమ్మ రాజ్యంలో మాకు సొంత ఇల్లు కల నెరవేరిందని ఈ రోజు నా కుటుంబం మా కళ్ళమీద మేము నిలబడే విధంగా మా జీవితంలో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మేము ఎప్పుడూ ఋణపడి ఉంటామనిసంతోషాన్ని వ్యక్తం చేసినారు.. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మచ్చ వెంకటేశ్వరరావు(బుజ్జి), ఉప సర్పంచ్ జంగా పుష్పవతి, మాజీ సర్పచ్ మట్టూరి నాగేశ్వరావు, కూరకుల ప్రసాద్, మొక్క గోపాలపకృష్ణ, గాలి శ్రీనివాసరావు, తెళ్ళూరి వీరయ్య, మోదుగు మురళి, కంభంపాటి సత్యనారాయణ, దుద్దుకూరి అనిల్ (మున్నా) యాదవ్, నారా పోగు నాంచారయ్య, షేక్ జమీల్, బొడ్డు హుస్సేన్, సాగినేని నాగు, నార పోగు నాగరాజు, బండ్ల శ్రీనివాస్, పింగుల తిరుపతయ్య, గోళ్ళ వెలంక టేశ్వర్లు, తడికమళ్ళ రామానుజనేయుకు, తడికమళ్ళ శివ, మొక్క రాములు, నారపోగు ఉదయ్, నారపోగు ఉపేందర్, తదితర గార్లు పాల్గొన్నారు...



## లింగాపూర్ లో పశు వైద్య శిబిరం..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని లింగాపూర్ గ్ర్రామలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంని గ్రామ సర్పంచ్ మ్నోట సమ్మవ్వ సమ్మయ్య, ఉపసర్పంచ్ తాళ్ల వెంకటేశం ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినిగం చేసుకోవాలని కోరారు.

# మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు..

## - శాంతి తమ భావమే గుడ్ ఫ్రైడే ముఖ్య ఉద్దేశం..

చంద్రుగొండ ప్రభాతవార్త :






మండలంలోని గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా క్రైస్తవ సోదరులు నిర్వహించుకున్నారు శాంతి సమభావమే గుడ్ ఫ్రైడే ఉద్దేశమని క్రైస్తవ మత గురువులు ఫాదర్లు, పాస్టర్లు, తెలిపారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా మండల వ్యాప్తంగా శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చర్చిలు, సమాధుల తోటల్లో ప్రార్థనలు జరిగాయి. మత గురువులు, ఫాదర్లు, పాస్టర్లు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గుడ్ ఫ్రైడే సందేశం ఇచ్చారు. క్రీస్తు శిలువ మరణం పొందిన రోజును పురస్కరించుకుని క్రీస్తు శ్రమ, కష్టాలను గుర్తుకు తెచ్చుకుని ప్రార్థనలు నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా శిలువ మార్గం ప్రదర్శన నిర్వహించారు. 41 రోజులపాటు క్రైస్తవులు ఉపవాసాలు, దీక్షలు చేసి అత్యంత కఠిననిష్టలతో ప్రార్థనల్లో పాల్గొన్నారు. శిలువను ధరించిన విశ్వాసులు చంద్రుగొండ అంబేద్కర్ కాలని నుంచి అయ్యన్నపాలెం చర్చి వరకు పురవీధుల్లో ఊరేగించారు. అలాగే మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో మండలంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు, ఫాదర్లు మాట్లాడుతూ... త్యాగానికి ప్రతీకగా, ప్రేమభావనే ధ్యేయంగా, శాంతిని అందించడమే లక్ష్యంగా గుడ్ ఫ్రైడే నిలుస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలను ఆచరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడు ఏసురత్నం, సెక్రెటరీ ఎస్ లాజరస్, ట్రెజరర్ జడ్సన్, గౌరవ అధ్యక్షులు ఆంటోనీ, మండల సేవకులు తదితరులు పాల్గొన్నారు.




# ఫ్రెండ్స్ ఫౌండేషన్ రేషన్ వితరణ

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



తాటిపల్లి లక్ష్మయ్య పుట్టినరోజు సందర్భంగా ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 28వ డివిజన్లోని నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ... అమ్మ ఫౌండేషన్ ద్వారా నిత్యం నిరుపేదలకు, అనాధలకు సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపడుతున్నామన్నారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. యువత సామాజిక స్పృహతో ఆయన సమాజానికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

# కార్పొరేటర్‌కి సన్మానం...

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన 14వ డివిజన్ కార్పొరేటర్ కూరపాటి సుధాకర్ రాజు ను డివిజన్లో ఉన్న సింగరేణి రిటైర్డ్ కార్మికులు జయరాజు, ఎన్ఆర్కే రెడ్డి, ఈశ్వరయ్య, నాగేశ్వరరావు, ఆర్. నాగేశ్వరరావు, రాయలింగ్( ఐటిఐ రిటైర్డ్ ప్రిన్సిపల్), జార్జి, రాంచందర్, వెంకటేశ్వర్లు, రాయలింగు, లక్ష్మీనారాయణ, స్వామి, బాల లింగం, పుల్లారావు, రామ్మూర్తి అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.



# లారీ ఢీకొట్టి వ్యక్తి మృతి

## - జగన్నాధపురం వద్ద విషాదం

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాధపురం పరిధిలోని పెద్దమ్మ గుడి సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాల్వంచ వెంగళరావు కాలనీ కి చెందిన గుర్రం దుర్గారావు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. టాటా మోటార్స్ ఎదురుగా వేగంగా వెళ్తున్న లారీ ఒక్కసారిగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఢీకొట్టిన తీవ్రతకు బాధితుడు ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

# వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్యాయత్నం

చుంచుపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



వరకట్న వేధింపుల కారణంగా వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధ్యురాలి తండ్రి సోని సాహెబ్ పోలీసులకు చేసిన ఫిర్యాదు ప్రకారం వివరాలిలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ కు చెందిన సోని సాహెబ్ తో తన కుమార్తె ఫైజా బేగం ను 2017 ఫిబ్రవరి 19న యాకుబ్ పాషాకు ఇచ్చి వివాహం జరిపించారు. వివాహ సమయంలో ఐదు లక్షల నగదును కట్నంగా మూడు తులాల బంగారం ఆరు లక్షల విలువైన ఫర్నిచర్ గృహోపకరణాలను ఇచ్చారు. వివాహం జరిగి మూడు నెలల తర్వాత నుండి అదనపు కట్నం కోసం తన కుమార్తెను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నారని తండ్రి పేర్కొన్నాడు. ఈ విషయమై పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీలు కూడా జరిపించామని అయినా తన అల్లుడి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. ఫైజా బేగం భర్త యాకుబ్ పాషా, అత్త ఇద్దరు కలిసి తన కూతుర్ని ఇబ్బందులు పెట్టే వారని, తాను సింగరేణిలో రిటైర్డ్ అయిన తర్వాత వచ్చిన డబ్బుల్లో 17 లక్షలు నగదు తో పాటు రామాంజనేయ కాలనీ కాలనీలో ఉన్న అత్తమ్మ ఇంట్లో సగభాగం కఠినంగా ఇస్తేనే తన వద్ద ఉండాలని మరింతగా గొడవలు చేస్తుండడంతో ఈ నెల రెండవ తేదీన రాత్రి సమయంలో తన కుమార్తె నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని పేర్కొన్నారు. తన అల్లుడి కారణంగా తమకు ప్రాణహాని ఉందని తమ ఇంటి ముందు ఆరుగురు గుండాలను ఉంచడంతో భయభ్రాంతులకు గురై డల్ 100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశామని, తర్వాత తన బిడ్డను ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించామని తండ్రి సోనీ సాహెబ్ తెలిపారు. వరకట్న వేధింపుల కారణంగానే తన కుమార్తె ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని విచారణ జరిపి తన కుమార్తెకు న్యాయం చేయాలని కోరారు.

# ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించడం భావ్యం కాదు

## - మురహరి బిక్షపతి జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు

గోవిందరావుపేట ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించడం భావ్యం కాదని జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు మురారి బిక్షపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఆనాటి ఉద్యమం పాల్గొన్న వారితో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు తమ ఉద్యమ అనుభవాలను చర్చించడం, ప్రత్యేక రాష్ట్రము కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.. ఉద్యమకారుల ఆకాంక్ష తొందరగా నెరవేరాలని, వారికి గుర్తింపు ఇచ్చి తగిన గౌరవం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి మాట్లాడుతూ ఉద్యమకారులు ఎవరైనా వారు తగిన గౌరవం సమాజం లో పొందడానికి అర్హులే అని, వారిని ప్రభుత్వాలు విస్మరించడం బావ్యం కాదని, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు..ఈ కార్యక్రమం లో సీనియర్ ఉద్యమకారులు రేండ్ల సంతోష్, తెల్ల హరి ప్రసాద్, ఇరుగు పైడి, యాస పూలమ్మ, బత్తిని వెంకట్, శ్యామ్ సుందర్, బుర్రి సతీష్, యాస కళావతి, సమ్మక్క, కరుణాకర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు..



# దొడ్డి కొమురయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మం ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



దొడ్డి కొమురయ్య జీవిత ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం లకారం ట్యాంక్ బండ్ వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిర స్థాయిగా నిలిచారని, వారి ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో ఎదురైన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారని, రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, తెలంగాణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బిసి సంఘ నాయకులు కూరాకుల నాగభూషణం, కురుమ సంఘ జిల్లా అధ్యక్షులు మాయర గంగయ్య, గౌరవ సలహాదారు చావళ్ల నాగేశ్వరరావు, కోడి లింగయ్య, చిత్తారు ఇందుమతి, గూడె మల్లయ్య, భూక్యా శోభా నాయక్, కొరివల్లి శ్రీనివాస్, పెల్లూరి విజయ్ కుమార్, సాదిక్ అలీ, మేకల సుగుణా రావు, వావల నాగరాజు, మూడుముంతల గంగరాజు, తమ్మారపు బ్రహ్మయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ గ్రామంలో అభివృద్ధి ప్రతిభను ప్రతిబింబించే వినూత్న ప్రయత్నం

**- బోనకల్ గ్రామాభివృద్ధికి అందరి సహకారం**

## అవసరం: సర్పంచ్ జ్యోతి కొండ

**బోనకల్, ప్రభాతవార్త:** బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన




వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఆవరణలో ఫోటో చిత్రీకరణ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రత్యేకంగా ముందుండి నిర్వహించడం విశేషం. గ్రామంలో నిర్వహించిన రహదారి నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థలు, పరిశుభ్రత చర్యలు, పచ్చదనం కార్యక్రమాలు తదితర అభివృద్ధి పనులను ఈ ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు స్పష్టంగా చూపించారు. దీనివల్ల గ్రామ ప్రజలు తమ గ్రామంలో జరిగిన మార్పులను ప్రత్యక్షంగా చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు సర్పంచ్ జ్యోతి కొండ కృషిని మరియు పంచాయతీ పాలకవర్గం, మల్టీపర్పస్ వర్కర్ల పనితీరును ప్రశంసిస్తూ, గ్రామాభివృద్ధి



కోసం ఇలాంటి పారదర్శక కార్యక్రమాలు మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి దిశగా తీసుకున్న ఈ చర్య ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

**- బోనకల్ గ్రామాభివృద్ధికి అందరి సహకారం**

## అవసరం: సర్పంచ్ జ్యోతి కొండ

బోనకల్ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలంటే మండల అధికారులతో పాటు స్థానిక ప్రజల సహకారం అత్యంత అవసరమని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ పేర్కొన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే అధికారులు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ వంటి అంశాల్లో అందరి భాగస్వామ్యం ఉంటేనే వేగవంతమైన పురోగతి సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు వచ్చి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సహకారంతో బోనకల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని సర్పంచ్ జ్యోతి , ఉప సర్పంచ్ బానోతు కొండ, కార్యదర్శి కోలా రాజేశ్వరి, పంచాయతీ పాలకవర్గం ఆశాభావం వ్యక్తం చేశారు.

# బోనకల్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**బోనకల్ , ప్రభాతవార్త:** బోనకల్ గ్రామంలో దోమల పెరుగుదలను అరికట్టేందుకు గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని కాలువలు, నీటి నిల్వలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి శుభ్రపరిచే కార్యక్రమాలను వేగవంతం చేశారు. అంతేకాకుండా, దోమల నివారణ కోసం గ్రామంలో ఫాగింగ్ నిర్వహించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, నిల్వ నీటిని తొలగించడం వంటి చర్యలను అమలు చేస్తున్నారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు మంచి స్పందన చూపుతూ, గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు సహకరిస్తున్నారు. ఆరోగ్యకరమైన వాతావరణం



కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ కోరారు

# పేదల బియ్యం పెద్దల పాల

**- ఇబ్బంది పెడుతున్న రేషన్ షాప్ డీలర్**

**- పట్టించుకోని అధికారులు**

**ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 3(ప్రభాతవార్త):**

కేంద్రం ప్రభుత్వం పేదల కోసం చౌక దుకాణం నుండి ఇస్తున్న బియ్యం పెద్దల పాలు అవుతున్నాయని ఆరోపణలుబలంగా వినిపిస్తున్నాయి. ఖమ్మం నగరంలోని ఖానాపురం బాలాజీ నగర్ నెంబర్ షాప్ లో గల రేషన్ షాప్ డీలర్ తో ప్రజలు తీవ్ర సతమతమవుతున్నామని పేర్కొంటున్నారు. రేషన్ బియ్యం కోసం ఎప్పుడు వెళ్లినా కూడా రేషన్ బియ్యం లేవంటూ సమాధానం చెప్తూ, నిత్యం మద్యం మత్తులో షాపులోనే మద్యం సేవిస్తూ మహిళలు అని కూడా చూడకుండా వారి ముందే మద్యం సేవిస్తూ రేషన్ బియ్యం లేవంటూ ఎంత డబ్బులు కావాలో తీసుకు వెళ్ళండి అంటూ నిరక్ష ్యంగా సమాధానం చెబుతూ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు పలువురు మహిళలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే రేషన్ బియ్యం వచ్చి నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ బియ్యం ఇవ్వకపోగా పైకెళ్ళి మద్యం సేవించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే రేషన్ షాప్ పై అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ అధికారులు నామమాత్రంగా సీజ్ చేసి వదిలేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అసలే మండుతున్న ఎండలకు ఉదయం నుండి సాయంత్రం వరకు కూలికి వెళ్లి వచ్చిన మహిళలు రేషన్ బియ్యం తెచ్చేందుకు పలుమార్లు తిరిగినప్పటికీ డీలరు సమయానికి ఉండకపోవడంతో ఒకవేళ ఉన్నప్పటికీ ఎప్పుడూ కూడా మద్యం సేవిస్తూ రేషన్ బియ్యం ఇస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. మహిళలు తిరిగి తిరిగి ఇక రాకపోవడంతో సదరు డీలర్ మధ్యవర్తులతో కుమ్మక్కై రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటున్నాడని తీరా బియ్యం కోసం వెళ్లిన మహిళలకు సదరు డీలరు చుక్కలు చూపిస్తున్నాడని ఉదయం నుండి సాయంత్రం వరకు కూలి చేసుకొని సాయంత్రం రేషన్ షాప్ కి వెళితే ఎప్పుడు వెళ్ళినా షాపు తాళం వేసి ఉంటుందని ఇక బియ్యం ఎప్పుడు తెచ్చుకోవాలో అర్థం కాక సతమతమవుతున్నట్లు పలువురు మహిళలు పేర్కొంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తమకు సరైన సమయంలో రేషన్ బియ్యం అందే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**మహదేవపూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**

మండలంలోని రాపెల్లికోట గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు సర్పంచ్ కళ్ళ గట్టయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, పెద్దలు, రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వేడుకల ప్రారంభంలో సర్పంచ్ కళ్ళ గట్టయ్య సహా గ్రామ పెద్దలు దొడ్డి కొమురయ్య, దొడ్డి మల్లయ్య సంఘాల నాయకుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ...దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటం గురించి గుర్తుచేసిన నేతలుఈ సందర్భంగా రాపెల్లికోట సర్పంచ్ కళ్ళ గట్టయ్య,సీనియర్ జర్నలిస్టు, మాజీ మండల అధ్యక్షుడు కాట్రేవుల లచ్చన్న, అఖిల భారత యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి అమరులైన వారిలో దొడ్డి కొమురయ్య కూడా ఒక పోరాట



యోధుడని గుర్తుచేశారు. రాయలా సర్కారు, దేశముఖ్లు, భూస్వాముల వ్యవస్థలో ప్రజలు వెట్టి చాకిరి, అధిక పన్నులు, దోపిడీ చెంత బాధపడుతున్నందున, ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతం అంతటా ఆంధ్ర మహాసభ నాయకత్వంలో తిరుగుబాటు ఉద్యమం మొదలైందని వివరించారు. గ్రామాల్లో సాయుధ పోరాటం, సంఘాలు, నాయకత్వంప్రసంగిస్తూ నేతలు గత కాలంలో గ్రామాల్లో సాయుధ పోరాటం ఎలా మొదలైంది నేపథ్యం గురించి వివరించారు.




# సిలువ యాగం వలననే మనవాళికి మోక్షం కత్తి సదానంద్ పాల్

**బోనకల్, ప్రభాతవార్త:** యేసు క్రీస్తు సిలువ త్యాగం వలన,అయన



పవిత్రమైన రక్తం చిందించుటం వలననే ఈ లోకంలో మానవాళికి రక్షణ వచ్చిందని,మనలో మనము అహంకారాన్ని,గర్వాన్ని తగ్గించుకొని, ప్రేమ, త్యాగం, సహనం గుణాలనుఅలవర్చుకోవాలని, సిలువ శ్రమలను గుర్తు తెచ్చుకొని ఒకరినొకరు పరస్పర సహకారంతో ఉండాలని, ఇతరుల చేత బాధింపబడుతున్నప్పుడు కూడా ఎదుటివారిని క్షమించమన్న సిలువలో యేసు పలికిన మాటను అందరూ అనుకరించాలని కత్తి సదానంద్ పాల్ అన్నారు గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం కలకోట తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆరాధనలో అయన పాల్గొన్నారు , మనుష్యులు అందరూ దేవుని పోలిన క్షమాగుణం కలిగి నిత్యజీవమును పొందుకొనటంవలన ఆయనతో పరలోకంలోనికి ఎత్త బడతామని దైవ జనురాలు కత్తి జయపాల్ అన్నారు ,సిలువ శ్రమలలో సహితం యేసు తన తల్లిని జ్ఞాపకం చేస్తూ తల్లి తండ్రుల భాధ్యతలను చూడాలన్నారు,ప్రతి విశ్వాసి చెడు దప్పికాలకు దూరంగా ఉంటూ ఆత్మీయ దప్పికను కలిగి ఉండాలని అనూష పాల్ అన్నారు.. అనంతరం సిలువలో యేసు పలికిన ఏడు మాటలును గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో సంఘ పెద్ద యంగల జీవరత్నం, తోటపల్లి సాల్మన్, యంగల అమరయ్య, గద్దల ముత్తయ్య, మాతంగి శ్రీను, బరుగుల ఎంకయ్య, యంగల ఏసేపు, కొమ్ముగిరి నరేష్,యంగల ప్రదీప్, మాతంగి అశోక్, పలువురు సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో క్రైస్తవుల గుడ్ ఫ్రైడే వేడుకలు

**- పది కిలోమీటర్లు సాగిన సిలువ యాత్ర**

**మధిర ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** క్రైస్తవుల ఉపవాస దీక్షల క్రమంలో శుభ శుక్రవార పండుగను పురస్కరించుకొని శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి చర్చి పరిధిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి జీసస్ సిలువ కార్యక్రమాన్ని యేసు నామమును స్మరించుకుంటూ చేపట్టారు. మండల పరిధిలోని ఆర్ సి ఎం బయ్యారం విచారణ గురువులు రెవ. ఫా ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో.. మహదేవపురం నుండి బయ్యారం వరకు సుమారు పది కిలోమీటర్ల పాటు సిలువ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంల్లోబయ్యారం విచారణ పరిధిలోని మహదేవపురం, ఇల్లూరు, దేశినేనిపాలెం, మడుపల్లి, అల్లినగరం, గోవిందాపురం, గ్రామ సంఘస్తులు పాల్గొన్నారు. మహదేవపురం నుండి ఇల్లూరు, దేశినేనిపాలెం, మడుపల్లి మీదుగా బయ్యారం వరకు సాగిన ఈ యొక్క సిలువ మార్గంలో ఆర్ సి ఎం సంఘస్తులు అందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మానవాళి పాప విమోచన కోసం, లోక క్షేమం కోసం తన ప్రాణాన్ని అర్పించిన ప్రేమ స్వరూపుడు, దైవ కుమారుడు యేసుక్రీస్తు శిలువ మరణాన్ని స్మరించుకునే అత్యంత పవిత్ర దినమే “గుడ్ ఫ్రైడే“ అని బయ్యారం విచారణ గురువులు ఫాదర్ ఇమ్మానుయేలు తెలిపారు. సమస్త మానవాళి యేసుప్రభు యొక్క మార్గంలో నడుస్తూ ప్రజలందరూ కూడా శాంతి, సమాధానం తో మెలగాలని ఇరుగు పొరుగు వారితో ప్రేమయుతంగా ఉండాలని తెలిపారు. ఈ యొక్క సిలువ మార్గంలో సంఘ కాపరులు చిలకబత్తిని కిరణ్, చిలకపత్తిని కళ్యాణ్, గుంజ సునీల్, అన్ని గ్రామాల దీక్షాపరులు, సంఘస్తులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



## జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు. జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా ఏప్రిల్ 1 నుండి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడగా, ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్‌గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై విపులంగా శిక్షణ అందించారు. శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి



ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఎంతో కీలకమని అన్నారు . అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం కొనసాగింది.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## రుద్రంపూర్ పంచాయతీలో గ్రామసభ

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రుద్రంపూర్ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ భానోత్ కేస్లీ అధ్యక్షతన జరిగిన గ్రామసభ లో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్ జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం బాలాజీ, ఉప సర్పంచ్ తోటరాజు, వార్డ్ మెంబర్స్, గ్రామస్థాయి అధికారులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు హాజరైనారు.

## ఐడిఓసిలో దొడ్డి కొమరయ్య జయంతి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నాడు దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి / కన్వీనర్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన దొడ్డి కొమరయ్య చిత్రపటమునకు పూల మాలను వేసి నివాళులర్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ వి. వేణుగోపాల్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర భావితరాలవారికి ఆదర్శనియం అని, వారు చేసినటువంటి పోరాటం, చూపించిన చొరవ నేటితరం వారు అచరించాలని తెలియజేసినారు. ఈ కార్యాక్రమములో దుడల బుచ్చయ్య, సుంక



పెద్దాపురం, కంచెర్ల లింగయ్య, బైరి రవి కుమార్, కె. సాయి కుమార్, దుడల కిరణ్, జిల్లా అధికారులు, వసతిగృహ సంక్షేమాధికారులు, కార్యాలయ సిబ్బంది కార్యాక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాదరణ వున్న పొంగులేటిని విమర్శిస్తే మీకు పుట్టగతులుండవ్

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు**

**- కేటీఆర్, హరీష్ రావుల దిష్టిబొమ్మ దగ్ధం**




**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలోనే అత్యంత ప్రజాదరణ గల వ్యక్తిగా పేరొందిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసే బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు లకు పుట్టగతులుండవని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇటీవల మంత్రి పొంగులేటి పై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను నిరసిస్తూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం అంబేద్కర్ సెంటర్ లో కేటీర్, హరీష్ రావు ల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రజాసేవను ధ్యేయంగా తీసుకుని, అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న గొప్ప నాయకుడు పొంగులేటి అని ప్రశంసించారు. రెవెన్యూ శాఖలో ఆయన అమలు చేస్తున్న సంస్కరణలు, భూసంబంధిత సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవ విశేషంగా అభినందనీయమని తెలిపారు. ఈ ప్రజాహిత కార్యక్రమాలే కొందరిలో అసహనానికి కారణమై, తప్పుడు ఆరోపణలకు దారితీస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాలు ఎప్పటిలాగే అభివృద్ధిని అడ్డుకోవడానికే ఇలాంటి దుష్ప్రచారాలకు దిగుతున్నాయని అన్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించడమే ఈ ఆరోపణల అసలు ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. రాజకీయ మనుగడ కోసం కేటీఆర్, హరీష్ రావు మరియు తెరాస ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని, దీనితో వారికి పుట్టగతులుండవని కొత్వాల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, డాక్టర్ బీవీస్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, చింతా నాగరాజు, ఆవుల మధు, భట్టు మురళి, భట్టు లక్ష్మణ్, రాము నాయక్, కాపా శ్రీను, గుండు రవి, గిరి ప్రసాద్, కటుకూరి శేఖర్ బాబు, బ్యాంకు చారి, మస్నా శ్రీను, అశోక్, గల్లా శోభన్ బాబు, బాలూ, తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పశు వైద్యశాల

**- కొత్త భవనం నిర్మాణం కోసం గ్రామస్థుల అర్జీలు**

పాల్వంచ టౌన్,ఏప్రిల్ 03(ప్రభాతవార్త ):

పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పశు వైద్యశాల భవనం శిథిలావస్థలో ఉండి సంవత్సరాలు గడుస్తున్నా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్ విమర్శించారు.గ్రామంలోని పశు వైద్యశాల భవనం పూర్తిగా దెబ్బతినడంతో,పశువులకు చికిత్స కోసం వచ్చే రైతులు భయాందోళనకు గురవుతున్నారని ఆయన తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో వైద్య సేవలు కొనసాగించడం ప్రమాదకరమని,ఎప్పుడైనా అవశృతి చోటుచేసుకునే అవకాశముందని హెచ్చరించారు.ఈ సమస్యపై పలుమార్లు మండల అధికారులకు,జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వినతిపత్రాలు అందజేసినా




ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తక్షణమే తొలగించి, ఆధునిక సదుపాయాలతో నూతన పశు వైద్యశాల భవనాన్ని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

## హనుమాన్ టెంపుల్ కు స్థలం కేటాయించండి..

**- ఎమ్మెల్యే, ఏరియా జీఎంలకు వినతి...**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** సింగరేణిలో 7ఇంక్లైన్ ఎత్తుగడ్డ హనుమాన్ టెంపుల్ కు సంబంధించి స్థలంను కేటాయించాలని, ఆలయ నిర్మాణం కోసం సింగరేణి యాజమాన్యంతో మాట్లాడాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావును హిందూ వాదులు కోరారు. మర్యాద పూర్వకంగా కలిసి స్థలము, గుడిని నిర్మించి ఇచ్చే విధంగా సింగరేణి





యాజమాన్యంతో మాట్లాడి సహకరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. అదే విదంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు ని మర్యాద పూర్వకంగా కలిసి ఈ విషయాన్నీ విన్నవించారు. వినతి పత్రం అందజేశారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు





ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:
తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, అమరవీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్ లు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రాణం పెట్టిన మహానుభావుడు అని అన్నారు. నిరంకుశ రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి రైతుల హక్కుల కోసం తన ప్రాణాన్ని అర్పించిన గొప్ప యోధుడు అని కొనియాడారు. తెలంగాణలో రైతులు, కార్మికులు, పేద ప్రజల కోసం పోరాడిన దొడ్డి కొమరయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. ఆయన చూపిన పోరాట మార్గంలో నడుస్తూ సమాజంలో అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. దొడ్డి కొమరయ్య త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రజల కోసం పోరాడే ధైర్యం నాయకుల్లో ఉండాలని సూచించారు. టిఆర్ఎస్ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద జేఏసీ నాయకులు బిచ్చల తిరుమల, ఖమ్మం నగర బీసీ సెల్ అధ్యక్షుడు మేకల సుగుణరావు, మాటూరు లక్ష్మీనారాయణ, నగర ప్రచార కార్యదర్శి షకీన, బోజెడ్ల రాంమోహన్ ,బీఆర్టీయూ నాయకులు ఎండీవై పాషా, చిన్న మల్లేశం, కురుమ ఆరంపుల వీరభద్రం, సత్తార్ మియా, ఉస్మాన్ నెమలి కిషోర్, కుదురుపాక నర్సయ్య, రఫీ, ఆసిఫ్, మోటే కుమార్, ఫణికృష్ణ, పిడతల రామ్మూర్తి, తోడేటి లింగరాజు, చిత్తారు హిందుమతి, మాధవి, పోలే పొంగు వెంకట్, పిట్టల తిరుమ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలందరిలో వసుదైక కుటుంబం భావన వెల్లి విరియాలి

- ప్రపంచమంతటా శాంతి సమకూరాలి
- సర్వ మానవాళి రక్షణ కోసం సిలువ మోసిన ఏసుప్రభువు
- దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింపజేయాలి
- గుడ్ ఫ్రైడే సిలువ యాత్రలో ఖమ్మంలో ఆర్సిఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్
- ఖమ్మంలో ఐదు వేల మందితో ఎనిమిది కిలోమీటర్లు సాగిన సిలువ యాత్ర
- ఆకట్టుకున్న ఏసుక్రీస్తు సిలువ వేసే సన్నివేశం
- బోరున రోదించిన మహిళా విశ్వాసులు





**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త, ఏప్రిల్ 3:** ప్రజలందరిలో వసుదైక కుటుంబం అనే భావన వెల్లి విరియాలని ప్రపంచమంతటా శాంతి నెలకొనాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగరంలోని వైరా రోడ్డు లో ఉన్న నార్త్ ప్యారిస్ సెయింట్ ముజ్జకొని చర్చ్ నుంచి ప్రారంభమైన సిలువ యాత్రను బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ సర్వ మానవాళిని పాపాల నుంచి రక్షించడానికి ఏసుప్రభు సిలువ మోసారని కఠినమైన శ్రమలను అనుభవించారని తెలిపారు. దైవ కుమారుడైనప్పటికీ క్రీస్తు ప్రభువు ఎన్నో కష్టాలతో బాధింపబడి జనుల రక్షణ కోసం ప్రాణాలర్పించి , క్షమాపణ పంచి త్యాగము చేసిన వ్యక్తి ఏసుప్రభు అని తెలిపారు. బడుగు బలహీన కుటుంబాలకు వెలుగులు నింపి అందరికీ పరలోక దీవెనలు పంచిన దైవ కుమారుడు లోక రక్షకుడు అని తెలియజేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింప చేయాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పెద్ద మనసుతో తమ తీర్పును పునః సమీక్షించుకోవాలని కోరారు. ఖమ్మం వైరా రోడ్ ఆర్ సి ఎం చర్చి నుంచి ప్రత్యేక వాహనంలో సిలువ ధారణ సన్నివేశాలను ప్రదర్శిస్తూ సిలువయాత్ర నిర్వహించారు. 40 రోజులు ఉపవాస దీక్షలో ఉన్న యువకుడు నవీన్ ను ఏసుప్రభు వేషధారణలో సిలువపై ఉంచి భటులు విపరీతంగా కొట్టే సన్నివేశాలను ప్రదర్శించగా మహిళా భక్తులు బోరున రోదించారు. దాదాపు 5000 మంది భక్తులతో ఎనిమిది కిలోమీటర్లు ఆధ్యాత్మిక గేయాలతో, భక్తి ఉపన్యాసాలతో నార్త్ ప్యారిస్ చర్చి నుంచి సిలువయాత్ర వైరా రోడ్డు అంబేద్కర్ సెంటర్ , ఇల్లందు క్రాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, కొత్త బస్టాండ్ రోడ్డు, రాపర్తి నగర్ రోడ్డు, ఓవర్ బ్రిడ్జి మీదగా కరుణగిరి పుణ్యక్షేత్రానికి చేరుకుంది. కరుణగిరి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ఆధ్యాత్మిక శోభతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు ఫాదర్ సూరేపల్లి ఐజక్, ఫాదర్ విజయ్ కుమార్, ఫాదర్ జి సురేష్, ఫాదర్ జ్ఞానేష్, ఫాదర్ జయరాజు, ఫాదర్ గోవా శౌరయ్య, ఫాదర్ ఏసు రాజు, ఫాదర్ జోసెఫ్, ఫాదర్ రాజు, ఫాదర్ టి ఆంటోనీ, కొమ్ము ప్రసాద్, ముత్తమాల ప్రసాద్, బ్రదర్స్, సిస్టర్స్, పలు ఆర్.సి.యం చర్చ్ ల సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూదాన నిర్వాసితులందరికీ న్యాయం చేయాలి

- ఇళ్లు కోల్పయిన వారందరికీ అక్కడే ఇళ్లు నిర్మించాలి
- ఓపిఆర్డి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జతిన్ కుమార్, విజయేందర్

ఖమ్మం, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:




ఖమ్మం వెలుగుమట్లలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులందరికీ అక్కడ ఇళ్లస్థలాలిచ్చి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఓపిఆర్డి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జతిన్ కుమార్, విజయేందర్ డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రుల ఆదేశాలతో ఎనిమిదేళ్లుగా అక్కడే నివాసముంటున్న పేదల ఇళ్లను అమానుషంగా కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెలుగుమట్ల కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించకపోయినా వారు అనేక ఇబ్బందులు పడుతూ అక్కడే నివశిస్తున్నారని, వారి ఆవేదనను అర్థం చేసుకోకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులు కూల్చివేశారని విమర్శించారు. పైగా డబ్బులు వసూలు చేశారంటూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఫిబ్రవరిలో నిజనిర్ధారణ కమిటీ అక్కడ పర్యటించిందని, రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ఆధ్వర్యంలో విచారణ జరిపారని, పట్టాలున్న పేదల్లో భయభ్రాంతులు పోగొట్టాలని డిమాండ్ చేశారని వారు గుర్తు చేశారు. కమిటీ పర్యటించిన తర్వాత మంత్రుల ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇళ్లను కూల్చివేశారని విమర్శించారు. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు రావడంతో కొంతమందిని ఎంపిక చేసి, అక్కడనే ఇల్లు ఇస్తామని చెప్పి అర్హులకు అన్యాయం చేస్తోందన్నారు. అర్హులైన వారందరికీ అక్కడనే ఇళ్లస్థలం కేటాయించి ఇళ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఓపిడిఆర్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ మోహన్ పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ వార్షిక శ్వేత పత్రం విడుదల

- హర్షం వ్యక్తం చేసిన జర్నలిస్టులు




**ఖమ్మం ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఖమ్మం ప్రెస్ క్లబ్ పాలకమండలి వార్షిక ఆదాయ, వ్యయాల శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వార్షిక ఆదాయ వ్యయాలను టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్)ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు , టి యు డబ్ల్యూ జే (ఐజేయు) అధ్యక్షులు నామ పురుషోత్తం లు వెల్లడించారు. ఏప్రిల్ 2025 నుంచి మార్చి 2026 వరకు ఈ 12 నెలల కాలంలో 74 ప్రెస్ మీట్ల కు గాను 1,06,500 ఆదాయం లభించిందని, వీటిలో వర్కర్ జీతం, కరెంటు బిల్లు, వాటర్ బిల్లు, మైక్ సెట్ ల కొనుగోలు, విద్యుత్ పరికరాల కొనుగోలు, ప్రెస్ క్లబ్ కు అవసరమైన స్టేషనరీ తదితర కొనుగోళ్లకు రూ.75,756 రూపాయలు ఖర్చు అయినట్లు తెలిపారు. వీటిల్లో ఈ ఏడాది రూ.30,744 రూపాయలు మిగులు బడ్జెట్ గా లభించిందని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ప్రతి జర్నలిస్ట్ తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీలు వార్షిక ఆదాయ, వ్యయాల శ్వేత పత్రాన్ని విడుదల చేయటం పట్ల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్, టి యు డబ్ల్యూ జే (టిజేఎఫ్) ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పి. పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి కూరపాటి నరేష్, కమిటీ సభ్యులు మురళి, ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్, ఐజేయు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించడం అభినందనీయం



దుమ్ముగూడెం ప్రభాతవార్త: భారతదేశ చరిత్రలో సువర్ణాధ్యాయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని చట్టబద్దత రాజధానిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గర్వకారణమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర రావు కొనియాడారు చినబండిరేవు గ్రామంలో టిడిపి కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి లో సాంప్రదాయ పోటీ పడాలని ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ మెరుగైన జీవన ప్రమాణాలు పెంచాలని ఎటువంటి కక్షలు కార్పణ్యాలు లేకుండా అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు లుగా కలిసిపోయి ఆనందంగా విలసిల్లాలని విద్యా వైద్యం ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో ముళ్ళపూడి ప్రసాద్ కెల్లావేణు కల్లూరి ప్రసాద్ కెల్లా ప్రకాష్ గోపి సమ్మయ్య ఎస్.సుబ్బలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక దారికి మోక్షం కలగదా..?

**- దళితులు, బీసీలు కాబట్టే చిన్నచూపా..!**

**- సర్పంచ్, తహశీల్దార్‌లకు బాధ్యత లేదా..?**

**- దారి చూపకపోతే కార్యాలయాల ముందు ఆందోళనలు చేపడుతాం**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ డిమాండ్**





**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 03:**
దళితులపై, బీసీ లపై వివక్ష ఇప్పటికీ కొనసాగుతోందా, ఇక్కడ కూడా దండోరా చిత్రం సీన్ రిపీట్ అవుతుందా అనే అనుమానాలకు తావిస్తూ,స్మశాన వాటికకు వెళ్లే దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ అన్నారు.అశ్వాపురం మండల కేంద్రంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న గ్రామ దళితులు, బీసీలు అధికారుల నిరక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేశారు..గ్రామానికి చెందిన దళితవాడ ప్రజలు, బీసీ కులాల వారు తమకు కేటాయించిన స్మశాన వాటికకు సరైన దారి లేకపోవడంతో మృతదేహాలను తరలించడంలో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారని,వర్షాకాలంలో అయితే వారి పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, ఇళ్ల మధ్య నుండి,పంట పొలాలు గుండా వెళ్లాల్సిన పరిస్థితి రావడంతో వివాదాలు కూడా తలెత్తుతున్నాయిన్నారు. ప్రభుత్వ భూమిలోనే దారి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు దానిని అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు.ఈ విషయంపై ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా,ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హమన్నారు.ఇటీవల జిల్లా కలెక్టర్ గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా కూడా ఈ సమస్యను స్థానికులు వివరించారని కానీ ఈ సున్నితమైన అంశంపై కొంతమంది రాజకీయ లాభాల కోసం విమర్శలు చేయడం తగదన్నారు. సమస్య పరిష్కారం ముఖ్యమని, రాజకీయాలు కాదని వారు స్పష్టం చేశారు.దళితుల మౌలిక హక్కులకు సంబంధించిన ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి,స్మశాన వాటికకు సరైన దారి ఏర్పాటు చేయాలన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే తహశీల్దార్, పంచాయతీ కార్యాలయం ముందు ధర్నాలకు దిగుతామని, భారీ జన సందోహాన్ని కూడగట్టి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలి

**- మణుగూరు మండల రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనేం సరోజ**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 03:**
మణుగూరు మండలంలో అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పూర్తి చేయడంలో అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారని మణుగూరు రేణుక మహిళా మండలి అధ్యక్షురాలు పూనేం సరోజ అన్నారు. ఆమె శుక్రవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ప్రారంభమై సంవత్సరాలు గడుస్తున్న ప్పటికీ నేటికీ అసంపూర్తిగానే ఉందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు పనులు అసంపూర్తిగా నిర్వహించి పక్కకు ఉంటున్నారు తప్ప, పూర్తి చేయడం లేదన్నారు . ఆ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కే పూర్తి చేయకుండానే మరో చోట సైడ్ డ్రైన్, సీ సీ రోడ్ల పనులు అప్పగించడం ఎటువంటి అభివృద్ధి మంత్ర మో అధికారులే తేల్చాలనీ ఆమె డిమాండ్ చేశారు. అధికారుల నిరక్ష్యం కారణంగా రోడ్ల పైన ఎండలో ఎన్నో కష్టాలకోర్చి వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఇప్పటికైనా అందుబాటులోకి తేవాలని అన్నారు. ఇప్పటికైన మున్సిపాలిటీ అధికారులు అసంపూర్తిగా నిలిచిపోయిన మార్కెట్ ను అందుబాటులోకి తీసుకురావాలి. వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టిసారించి ఆ పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# భక్తిశ్రద్ధల నడుమ గుడ్ ఫ్రైడే వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 03:**
అశ్వాపురం మండల వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, సిలువ మార్గ దర్శనం కార్యక్రమాలు నిర్వహించగా, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువపై ఉండగా పలికిన ఏడు చివరి మాటలు ను పాస్టర్లు, ఆధ్యాత్మిక బోధకులు విశదీకరించారు. ప్రతి మాటలో ఉన్న ఆధ్యాత్మిక సందేశం, మానవత్వం, క్షమాభావం, త్యాగం వంటి విలువలను వివరించారు.యేసు క్రీస్తు మానవాళి పట్ల చూపిన అపారమైన ప్రేమను విశ్వాసులకు తెలియజేశారు.ప్రార్థనల సందర్భంగా విశ్వాసులు నిశ్శబ్దంగా ధ్యానం చేస్తూ, యేసు క్రీస్తు చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు.పాప విమోచనం కోసం తన ప్రాణాలను అర్పించిన యేసు బోధనలు ప్రతి



ఒక్కరు జీవితంలో ఆచరించాలని పాస్టర్లుపిలుపునిచ్చారు.మండలంలోని గ్రామాల్లో భక్తులు గుడ్ ఫ్రైడే వేడుకలలో కుటుంబ సమేతంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.

# తాగునీటి సమస్యను పరిశీలిస్తున్నాం

**- సర్పంచ్ సమ్మయ్య**

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 03:**
పంచాయతీ పరిధిలో త్రాగునీటి సమస్యను పరిశీలించడానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ మద్దెల సమ్మయ్య తెలిపారు.పొట్లపల్లి గ్రామపంచాయతీలో స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం అందించే కృషి చేస్తానని సర్పంచ్ సమ్మే అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామని అయన అన్నారు. బోర్లను పంపులను రిపేర్ చేస్తున్నట్లుగా తెలిపారు. అవసరమైన చోట నూతన బోర్లను వేస్తున్నట్లుగా తెలిపారు. సమస్య తెలిపిన వెంటనే



స్పందిస్తున్న ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు, భగీరథ డిఈ బ్రహ్మదేవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్, సెక్రటరీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**
మండలంలోని పాలంపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు గ్రామంలోని అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో శుక్రవారం శంకుస్థాపన చేశారు. పాలంపేట బస్టాండ్ సెంటర్ వద్ద విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్నట్లు అంబేద్కర్ యూత్ సభ్యులు పుల్యాల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అంబేద్కర్ యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 03:**



ఏం సాధించారని ప్రజా పాలన పేరుతో గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఎన్ని కల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మణుగూరు మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కుర్చీ ఎక్కిన దగ్గర నుండి ఈరోజు వరకు అరకొర తప్ప ఏ ఒక్క ప్రజాఉపయోగకరమైనటువంటి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు.ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ ఇలా అమల్లో మరియు 420 హామీలు కూడా ఏ మాత్రం నెరవేర్చకుండా మంత్రులు ఎమ్మెల్యేలు శంకుస్థాపనలకు ప్రారంభాలకు మాత్రమే పరిమితమై ఇంకా ప్రజలను మోసం చేయడం కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు యువకులకు,నిరుద్యోగులకు రైతులకు, వృద్ధులకు, గృహిణులకు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీను కూడా నెరవేర్చలేదని, మణుగూరు మండలంలో ఏ ఒక్క గ్రామ సభలో కూడా ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారులు, ప్రజా సమాధానం చెప్పలేదని ఆయన తెలిపారు.

# మణుగూరు ఏరియాలో మైన్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 03:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని అన్ని మైన్స్ లల్లో మైన్స్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అధికారులు శుక్రవారం ఫిట్నెస్ లేని సాని డంపర్లను నిలిపివేసినట్లు, పీకే ఓసి సెక్షన్2 లో పనిచేస్తున్న విపిఆర్ దుర్గ (డీఐఎంపీఎల్) ఓబీ కంపెనీలో ఆదివారం జరిగిన ప్రమాద సంఘటన నేపథ్యంలో డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ దిలీప్ కుమార్ రక్షణ తనిఖీ చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఈ తనిఖీలలో లో గుర్తించిన ఫిట్నెస్ సర్టిఫికేట్ తో పాటు అవసరమైన అనుమతులు లేని సుమారు వందకి పైగా సానీ డంపర్లను నిలిపివేసినట్లు, సెకండ్ షిఫ్ట్ బ్లాస్టింగ్ తర్వాత మొత్తం వాహనాల్లో కేవలం ముప్పై ఐదు భారీ డంపర్ లకే ఫిట్నెస్ అనుమతులు ఉన్నట్లు గుర్తించిన్నట్లు తెలిసింది. మిగిలిన ఫిట్నెస్ లేని వాహనాల పనులను పూర్తిగా పార్కింగ్ యార్డ్కే పరిమితం అయ్యేలా నిలిపివేసినట్లు తెలిసింది. ఇటీవల పీ కే ఓసీ2 లో జరిగిన ప్రమాదంలో ఒక ఓబి వర్కర్ చనిపోయిన నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు, ప్రమాద సంఘటనలు పునారవృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అనుక్షణం కార్మికులను సూపర్వైజర్లను అప్రమత్తం చేయాలని , వ్యక్తిగత రక్షణ పరికరాల ధరింపు, పని స్థలాలలో రక్షణ చర్యలు,హాల్ రోడ్స్, లైటింగ్, వాటర్ స్ప్రేయింగ్ తదితర అంశాలలో ప్రమాదాలు నివారణకు చేపట్టవలసిన రక్షణ చర్యలకు సంబంధించి తగు సూచనలతో కూడిన ఆదేశాలు ఓబి యాజమాన్యానికి జారీ చేసినట్లు తెలిసింది, అలాగే పర్యవేక్షణకు సంబంధించి సింగరేణి యాజమాన్యానికి కూడా తగు ఆదేశాలు అనగా కోల్ మైన్స్ రెగ్యులేషన్ (సిఎంఆర్ 2017) నిబంధనల ప్రకారం రక్షణ సూత్రాలు పాటించాలని ప్రతిరోజు క్రమం తప్పకుండా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ (యస్ యం పి) స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (యస్ ఓ పి) ప్రకారం గనిలో పనిలో గ్యారేజీలో అట్టి ఆదేశాలు అమలు చేయాలని లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

# ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.10,56,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా



లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనారోగ్యంతో ఎవరైనా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే లక్ష ్యంతో అత్యవసర సర్జరీలు కూడా రూ.30 లక్షల వరకు పూర్తిగా ఉచితంగా చేయించే అవకాశం తన ద్వారా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, ఎర్రా వసంతరావు, వాసం శ్రీనివాసరావు, పగడాల రాంబాబు, సర్పంచులు మోకాళ్ళ గురుమూర్తి, పగడాల రమాదేవి, గుజ్జుల శ్రీనివాసరావు, కూరం అర్జున్ రావు, తదితరులు పాల్గొన్నారు

# గుర్రాలచెరువులో త్రిపురాంబ సమేత కుండలేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుర్రాల చెరువు గ్రామంలో శ్రీశ్రీశ్రీ త్రిపురాంబ సమేత కుండలేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ దేవాలయానికి స్థలదాత అయినటువంటి సంకు రాత్రి సతీష్ చేతులు మీదుగా శంకుస్థాపన కార్యక్ర మాన్ని పూర్తిచేసారు. ఈ దేవాలయాన్ని గుర్రాలచెరువు, అశ్వరావు పేట యువకులు, శివ భక్తులు, వ్యాపారస్తులు కలిసి గుడిని నిర్మించడానికి కృషి చేస్తున్నారు. ఈ గుడి ప్రత్యేకతలు గుడిలో వున్నా ప్రధాన శివలింగానికి పురుషులు లతో పాటు మహిళలు, పిల్లలు కూడా లో అభిషేకం చేయవచ్చని తెలిపారు. ఈ దేవాలయం నిర్మాణం, శంకుస్థాపన వాస్తు పండిట్ మేడూరి సాంబ శివ ప్రసాద్ శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో నడుస్తుందిని తెలిపారు.



# బిర్రం ఆధ్వర్యంలో తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

రైతుల పాలిట కల్పవృషంగా మారిన పామాయిల్ గెలలు ధర రూ.21546 నుండి రూ.23,005 రూపాయలు పెరిగిన సందర్భంగా వినాయకపురం రైతాంగం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటానికి నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు రైతులు మాట్లాడుతూ తుమ్మల కృషితో పామాయిల్ పంట ధర పెరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మురళి, మరుతి వసంతరావు, నల్లపు రామారావు, ఉప్పల ప్రసాద్, పొట్టా రాజులు, బిర్రం ఉదయ్ కుమార్, రొయ్యల సత్యనారాయణ, ఉప్పల నాగు, సిం!!గదేవి దుర్గారావు, కక్కిరాల నాగరాజు, గాలి రాంబాబు, ఉప్పల దుర్గాప్రసాద్, ఉప్పల తాతారావు, ఆది ప్రశాంత్, ఇళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి ఓటమి రేపటి విజయానికి నాంది కావాలి

## బహుమతి ప్రధానోత్సవ సభలో ఎమ్మెల్యే రాగమయి పిలుపు

*తల్లాడ, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పిలుపునిచ్చారు. గత మూడు రోజుల నుండి స్వయం భూ వెంకట చలపతి దేవస్థానం కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రాష్ట్రాల కబడ్డి పోటీల ముగింపు సందర్భంగా జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఎమ్మెల్యే



మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామంలో ఐదు రాష్ట్రాల స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయం అని, క్రీడాకారులు నేటి ఓటమిని, రేపటి గెలుపుకు నాందికావాలనే పట్టుదలతో క్రీడల్లో రాణించాలని, ఓడిపోయినంత మాత్రాన కృంగి పోవద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి సాధించిన ఆంధ్రా స్కై కు రూ. 80,116లు, రంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానంలో నిలవగా రూ. 60 వేలు, తమిళనాడు తృతీయ స్థానంలో నిలవగా రూ.50 వేలు, హైద్రాబాద్ జట్టుకు నాల్గవ స్థానం లభించగా రూ. 40 వేలు, ఖమ్మం జట్టుకు ఐదవ స్థానం దక్కగా రూ. 30 వేలతో పాటు, వరంగల్, కుర్నవల్లి, బాపట్ల మెషిన్ ఏపి 9 జట్లకు నగదు బహుమతితోపాటు షీల్డులు బహుకరించారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, రంగారెడ్డి జట్ల మధ్య పోరు ఉత్కంఠగా సాగగా, చివరకు ఆంధ్రా స్కై జట్టు అగ్రస్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, డాక్టర్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సుజాత, వైరా మున్సిపల్‌చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఆలయ కమిటి చైర్మన్ అయిలూరి శ్రీనివాసరెడ్డి, దిరిశాల నరసింహారావు, అన్నెం కోటిరెడ్డి, పోతురాజు కోటయ్య, కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, చలపతి గౌడ్ పాల్గొన్నారు.

# తల్లాడలో గుడ్ ఫ్రై డే వేడుకలు

*తల్లాడ, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

తల్లాడ ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రై డే వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక ఆర్‌సిఎం చర్చి నుండి సిలువ మోస్తూ పాదయాత్ర ద్వారా ప్రదర్శన నిర్వహించగా చర్చి పరిధిలోని ఆయా గ్రామాల క్రిస్టియన్ సోదర్లు వందల సంఖ్యలో హాజరై విషాదంతో ర్యాలీలో పాల్గొన్నారు. గత 40 రోజుల నుండి ప్రేమానురాగాలతో ఉపవాస ప్రార్ధనలు చేసి గుడ్ ఫ్రై డే నాడు విరమించి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ ఏసుక్రీస్తు యొక్క విశిష్ఠతను వివరించగా భక్తులు పాటలు పాడుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో కర్నాటి లక్ష్మారెడ్డి, మూకర ప్రసాద్, సంఘ పెద్దలు, పాస్టర్లు పాల్గొన్నారు.








# జిన్నా కుటుంబానికి రాకేష్ రెడ్డి పరామర్శ

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

దమ్మపేట మండల బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ జిన్నా మాతృమూర్తి జాన్ బి కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులయ్యారు. గురువారం వారి కుటుంబ



సభ్యులను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావుతో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్, వార్డు సభ్యులు ధారా రాము, ఉయ్యాల లక్ష్మీ ్మనారాయణ, రూప రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, నాయకులు బెక్కం వెంకటేశ్వరరావు, కౌలూరి నాగయ్య, సున్నం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సంకా ప్రసాద్‌ను పరామర్శించిన ఏనుగుల రాకేష్‌రెడ్డి


*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

స్థానిక బిఆరఎస్ నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్ మాతృమూర్తి సంక వరలక్షి ్మ కొద్దిరోజుల క్రితం స్వర్గస్థులు కాగా బిఆరఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎకనామిస్ట్ ఏనుగుల రాకేష్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుతో కలిసి వరలక్షి ్మ చిత్రపటానికి పులు వేసి నివాళులర్పించారు. అనంతరం కాసాని నాగ శేష పద్మ(చంద్ర మోహన్) నివాసానికి వారి ఆహ్వానం మీరు వెళ్ళి స్థానిక నాయకులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో గత బిఆరఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే మెచ్చా తెచ్చిన పనులు తప్ప కొత్తగా తట్టెడు మట్టి కూడా పోసిన దాఖలాలు లేవని అన్నారు. మాటలకే తప్ప చేతల్లో ఏం లేదని ఆర్‌టిఓ కార్యాలయం గత ప్రభుత్వంలో తెస్తే నేడు అది మూత పడిన కనీసం పట్టించుకునే నాథుడు లేడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

*తల్లాడ, ఏప్రిల్ 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో స్వయం భూ వెంకటచలపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటి చైర్మన్ అయిలూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పాటు డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని గుడి చుట్టూ తిప్పి, అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో భాగం నీరజా చౌదరి, అన్నెం కోటిరెడ్డి, పోతురాజు కోటయ్య, దిరిశాల నర్సింహారావు, చలపతి గౌడ్ పాల్గొన్నారు.



## కారేపల్లి లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

*కారేపల్లి, ప్రభాతవార్త ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

సింగరేణి మండల కేంద్రంలో ని పెంట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రోమన్ క్యాథలిక్ దేవాలయం లో శుక్రవారం ఫాదర్ రెవరెండ్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రకాష్ ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు



సంబంధించి క్రైస్తవ సహౌదరి, సహౌదరులకు దైవ సందేశాన్ని వివరించారు. గుడ్ ఫ్రైడే సంధర్బంగా కారేపల్లి విచారణ పరిధిలోని విశ్వాసులు అందరూ కారేపల్లి ఆర్సీ ఎం చర్చి నుండి మొదలుకొని నిర్మల స్కూల్, అంబేద్కర్ సెంటర్, సినిమాల సెంటర్, బస్టాండ్ సెంటర్ నుండీ దేవాలయం వరకు శిలువమార్గం చేస్తూ పాదయాత్రగా వెళ్లారు. అనంతరం వారితో కలిసి రోమన్ క్యాథలిక్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహౌదరి, సహౌదరులకు దైవ సందేశాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో నిర్మలా స్కూల్ సిస్టర్స్, జ్యోతి సిస్టర్, పినీల సిస్టర్, ఉపదేషులు ప్రసాద్, వీరభద్రం, బాలస్వామి, సునీత, సుజాత, అనిత, సంగస్థులు రత్తయ్య, బస్వకుమార్, నాగభూషణం, బయ్య నాగేశ్వర్ రావు , సిలుముల, ప్రశాంత్ శ్రీను ,కుమార్, జయమ్మ, పద్మ, , తదితరులు పాల్గొన్నారు...

## వైరా లో ఘనంగా జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకలు

*వైరా టౌన్ ఏప్రిల్ 3 (ప్రభాత వార్త)*

వైరా మున్సిపాలిటీ లో జరిగిన గుడ్ ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, శుక్రవారం 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్షి ‌ ్మ శ్యాంబాబు సిలువ మోసారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ



మాట్లాడుతూ క్షమించడంలోనే నిజమైన విజయం ఉందని చాటి చెప్పిన క్రీస్తు త్యాగాన్ని స్మరించుకునే రోజు గుడ్ ఫ్రైడే. సర్వోన్నతుడైన దేవుని కుమారుడు తనను తాను తగ్గించుకుని రిక్తునిగా భువికి వచ్చి సమస్త మానవాళి పాపపరిహారార్థమై సిలువలో బలియాగమైన లోక రక్షకుడు ప్రభువైన క్రీస్తు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, 7 కౌన్సిలర్ పరిణితి సైదులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి. ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్ రెడ్డి, ఉంద్రు శ్యాం బాబు, వీరంశెట్టి సీతారాములు, పమ్మి అశోక్, మరియు పెద్ద ఎత్తున ప్రజలు, మత పెద్దలు పాల్గొన్నారు.

## నేడు పాత లింగాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

### మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

*కామేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తమండల స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తు న్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజ ల నరసింహారెడ్డి శుక్రవారం తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల గ్రామ శాఖ అ ధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజా ప్రతిని ధులు, అనుబంధ సంఘాల నాయకు లు, యువజన కాంగ్రెస్ నాయకులు, మ హిళా నాయకులు విరివిగా పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలనిఆయన కోరారు.

## ఏసు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలిపాస్టర్ ఏలియా

*కారేపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలని పాస్టర్ ఎం ఏలియా అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మాదారం గ్రామంలో ఏజీ సీఎం చర్చి నందు గురువారం గుడ్ ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరించుకుంటూ, క్రైస్తవులు



గుడ్ ఫ్రైడేను అత్యంత పవిత్రంగా, ఉపవాస ప్రార్థనలతో జరుపుకుంటారు. ఇది ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం, కల్వరిలో యేసు ఆత్మార్పణను, త్యాగాన్ని, మానవాళి శ్రేయస్సు కోసం ఆయన పడిన వేదనను గుర్తుచేసుకునే రోజు. ఈ రోజు చర్చిలలో ప్రత్యేక ఆరాధనలు, గంభీరమైన ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనమందరము దైవభక్తిలో ఆత్మీయ స్థితిలో ఎదగాలని మీరు ఇతరులకి సహాయ సహకారాలు అందిస్తూ ఇతరులందరి కోసం ప్రార్థనలు చేయాలని సూచించినట్లు తెలిపారు. మనమందరము ఆయన చెప్పిన బోధలోనూ నడుచుకోవాలి ఆయన మతాన్ని స్థాపించడానికి రాలేదు ఆయన ప్రజలను రక్షి ంచడానికి వచ్చాడు అని గుర్తుంచుకోవాలన్నారు. ఆ రక్షణలో మనమందరము నీతి నిజాయితీ యధార్థత మన యొక్క పాత స్వభావమును వదిలిపెట్టి మంచి స్వభావము కలిగి నడవాలి బోధించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లింగాలలో విజయవంతంగా సిలువ మార్గం

### శిలువను మోసిన విచారణ గురువులు బందెల వినయ్ జోసెఫ్

### బాలయేసు మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు

### పేదలకు అన్నదానం

*కామేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం కొత్తలింగాల బాల యేసు మందిరం ఆధ్వర్యంలో విచారణ గురువులు రెవ. రెండ్ ఫాదర్ బందెల వినయ్ జోసెఫ్ (ఎస్ ఎస్ ఎస్ ) నేతృ త్వంలో శుక్రవారం నిర్వహించిన జీసస్ శిలువమార్గం కార్యక్రమం విజయవంతం అయింది. మానవాళి పాప విమోచనకై జీసస్ తన 33వ, సంవత్సరం శిలువపై సజీవ మరణం ను పొందడంను పురస్క రించుకుని అత్యంత భక్తిశ్రధలతో కన్నీళ్ల పర్యంతంతో 12 స్థావరాల మీదుగా గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహిస్తూ శిలువ మార్గంను నిర్వహించడం జరిగింది. శిలు వను విచారణ గురువులు బందెల విన య్ జోసెఫ్ మోసారు. జాస్తిపల్లికి చెందిన గుండ్ల రమేష్ తన భుజం పై జీసస్ వేష ధారణతో మండుటెండలో సిలువను మోయడం జరిగింది. తొలుత ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించిన అనంతరం శిలువ మార్గంను ఆరంభించడం జరిగింది. శిలువ మార్గం లో క్రైస్తవ సోదరులు విరివిగా ఉపవాసాలతో భాగస్వాములు కావడం జరిగింది. జీసస్ మానవాళి పాప విమోచనకై సజీవ మరణం పొందినందు న ఆయన సందేశానికి అనుగుణంగా జీవించి మరణానంతరం పరలోక రాజ్యం ను పొందాలని కోరడం జరిగింది. ఉద యం 11గంటలకు ఆరంభమైన ఈ యా త్ర మధ్యాహ్నం 2గంటలకు విచార వద నాల మధ్య ముగియడం జరిగింది. గుండ్ల రమేష్ జీసస్ పాత్ర ను పోషించగా భట్టు ల పాత్రను క్రైస్తవ సోదరులు పోషించడం జరిగింది. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంఘ పెద్దలు ఐన, సులోచన, సంఘ స్తులు ప్రభాకర్, రాంబాబు, అనిల్, కుమా రి, జములమ్మ, ముత్తమ్మ, గుండ్ల సుధాక ర్, నంద్రు వెంకన్న, హెచ్చు నాగరాజు, చిప్ప లపల్లి ప్రసాద్, శరత్






## రహదారి మార్గం మరమ్మతులు చేపట్టరా

### ప్రమాదాలు జరిగితేనే అధికారులు స్పందిస్తారా!

*కారేపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త*

ఎన్నో నెలలుగా రహదారి మార్గం అధ్వానంగా మారి కంకర తేలి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకునే



నాథుడే లేడు. ప్రతినిత్యం అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ మార్గంలో ప్రయాణం చేస్తున్న ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి .వివరాల్లోకెళ్తేసింగరేణి మండల పరిధిలోని మాదారం రొట్టె మాకు రేవు గ్రామాల మధ్య గల 7 కిలోమీటర్ల రహదారి మార్గం అధ్వానంగా మారింది. రహదారి మార్గంపై కంకర లేచిపోవడంతో పాటు లోతైన గుంటలు ఏర్పడడంతో తరచుగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ప్రధానంగా రొట్టెమ్మకిరేవు గ్రామ సమీపంలో రైల్వే గేటు వద్ద మూలమలుపు మార్గం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో పూర్తిగా కంకర లేచిపోవడంతో పాటు గుంటలు ఏర్పడి ఎదురుగా వాహనం వస్తే తప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. గతంలో ఈ మార్గం ద్వారా భారీ వాహనాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఎర్రమరం తోలకాలు జరగడంతో బీటీ రహదారి పగుళ్లు వచ్చి గుంటలు ఏర్పడ్డాయి. ఇటీవల కాలంలో మాదారం కారేపల్లి రహదారి మార్గం మరమ్మత్తుల పనులు జరుగుతుండడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది . బీటీ రహదారి మార్గం ఇరువైపులా చెట్లు అలుముకుని ప్రయాణించటానికి వీలు లేని దుస్థితి నెలపొంది ద్విచక్ర వాహనా దారులు తరచుగా ప్రమాదాలకు గురికావలసి వస్తుంది ఇటీవల ఈ రహదారి మార్గంలో ఒకరు మృతి చెందిన విషయం విధితమే కొన్ని నెలల క్రితం రహదారి పరిస్థితిని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ భాగం రూపా నాగేశ్వరరావు సహకారంతో రహదారి మార్గాన్ని లెవెల్ ట్రాక్టర్ ద్వారా కొంత భాగం శుభ్రం చేశారు. పంచాయతీరాజ్ అధికారులు తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది

## జోగ్గూడెం లో మంచినీటి మోటార్ కు మరమ్మతులు

*కామేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో మంచినీటి మోటర్ కు శుక్రవారం సర్పంచ్ భూక్య సైదమ్మ, ఉప సర్పంచ్ జర్పుల అనిత, పంచాయతీ కార్యదర్శివత్సవాయి రవికుమార్ ఆధ్వర్యంలో మరమ్మతు పనులు నిర్వహించారు. వేసవికాలం దృష్ట్యా గ్రామస్తులు తాగు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్త చర్యగా మోటారుకు రిపేరు పనులు వారు నిర్వహించడం జరిగింది. ఈ విషయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రత్యేక కృషి, పట్టుదలను గ్రామ స్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భుక్య లక్ష్మణ్, జర్పుల గణేష్, పంచాయితీ సిబ్బంది జర్పుల హేమ్లా, జర్పు ల తిలక్, జర్పుల బాలు, గ్రామస్తులు, భూక్య సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కిష్టారం అభివృద్ధిపై నడుం బిగించిన సర్పంచ్..

**- త్రాగునీరు పారిశుధ్యంపై దృష్టి...**

**సత్తుపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**

ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను, రానున్న వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఇప్పటి నుండే పారిశుధ్య కార్యక్రమాలు పై కిష్టారం గ్రామ సర్పంచ్ నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు నడుం బిగించారు. గ్రామంలో డ్రైనేజీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ, ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు సర్పంచ్ సూచించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే త్రాగునీటి ట్యాంకులు, బోర్లు, ఇతర నీటి వనరులను శుభ్రంగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ రాజేశ్వరి అప్పారావు తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలు, ఈగలు వంటి



వ్యాధికారక కీటకాలను నివారించవచ్చని ప్రజలకు వివరించారు. గ్రామంలో ప్రతి కుటుంబం పారిశుద్ధంపై బాధ్యత తీసుకుంటే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం చాలా అవసరమని, ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఏవైనా నీటి లేదా పారిశుద్ధ్య సమస్యలు ఉంటే వెంటనే గ్రామ పంచాయతీకి సమాచారం ఇవ్వాలని సర్పంచ్ నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం నాగరాణి, వార్డ్ సభ్యులు పత్తిపాటి అశోక్, వాడే భవాని, ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త లక్షి శ్రీ కార్యకర్తలు శీలం వెంకటేశ్వరరావు, లోయ వీర వెంకయ్య, దొంత బాలకృష్ణ, తాళ్ల రమేష్ గ్రామ ప్రజలు మాయరా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో 19వ వార్డులో సీసీ రోడ్డు..

**- గత 30 ఏళ్ల నిరీక్షణకు తెర..**

**సత్తుపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. గత 30 సంవత్సరాలుగా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నీలం తులసమ్మ ఇంటి నుండి వనమా రాజ్యలక్షి శ్రీ ఇంటి వరకు ఉన్న మార్గంలో ఎట్టకేలకు నూతన సిమెంట్ రోడ్డు సి.సి. పనులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సహాయ సహకారాలతో, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ భాష ఆధ్వర్యంలో నిర్మాణాలు పూర్తి చేశారు. వార్డులోని ఈ అంతర్గత రహదారి పరిస్థితి గత 30 సంవత్సరాలు నుండి అధ్వానంగా ఉండేది. ఎందరో ప్రజాప్రతినిధులుమారినప్పటికీ, మా ప్రధానమైన సమస్యలు పరిష్కారానికి నోచుకో లేదని స్థానికుల విన్నపాన్ని మన్నించిన సత్తుపల్లి శాసనసభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవ చూపి, నూతన సీసీ రోడ్, నూతన పైప్ లైన్, డ్రైనేజీ, సోలార్ లైట్స్ కు నిధులు మంజూరు చేయించడంతో ఈ పనులు వేగంగా పూర్తయి నందుకు వార్డుకు చెందిన ప్రజలు 30 సంవత్సరాల కాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను





తీర్చినందుకు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ మనోభావాలనుమా ప్రాంతంలో మా సమస్యలను తొలగించిన కాంగ్రెస్ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి, ప్రత్యేక సహకారం అందించిన మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ భాషాకు , నిరంతరం అందుబాటులో ఉంటూ పనులను పర్యవేక్షి ంచిన వార్డ్ కౌన్సిలర్ కర్నాటి విజయ కుమారికి మేము రుణపడి ఉంటామనీ మా అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కాంగ్రెస్ నేతలు....

**సత్తుపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ పరిధిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల కృషితో నడుస్తున్న దోబీ ఘాట్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మహమ్మద్ కమల్ భాష, వీరి వాడ నాగభూషణం శుక్రవారం పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని కాంగ్రెస్ నాయకులు సూచించారు. రజక సోదరుల చిరకాల కోరికైన దోబీ ఘాట్ ఆధునీకరణకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ నిధులు మంజూరు చేయించడమే కాకుండా, పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆదేశించినట్లు నాయకులు తెలిపారు.



తమ వృత్తి నైపుణ్యానికి ఆసరాగా నిలుస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రజక సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు మారేశ్వర రావు, వినుకొండ వెంకటేశ్వరరావు, గజ్జల శీను తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక రజక సోదరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

**కల్లూరు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త :**

గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని కల్లూరు మండలంలోని పలు చర్చిలలో జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.



## కల్లూరులో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**కల్లూరు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండిలో ఘనంగా గుడ్ ఫ్రైడే పూజ కార్యక్రమాలు ప్రత్యేకంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని పెద్ద కోరుకొండిలో పునీత జోజప్ప దేవాలయం నుంచి వెన్నవల్లి గుట్ట వరకు పాదయాత్రతో 4 కిలోమీటర్ల మేర నడిచి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వెన్న వల్లిగుట్ట వద్ద మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉపవాస ప్రార్థనలతో పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు ప్రభువు మరణ సమయంలో 14 సార్లు పడిన పాటులను స్మరించుకుంటూ బైబిల్ వాక్యాలు పాటలతో పూజా కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమాల్లో మత గురువులు వినయ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా బోధించారు అదేవిధంగా కల్లూరు లోని కతోలిక చర్చి గురువులు సురేష్ జోషి లతోపాటు క్రైస్తవులు పురవీధులలో బైబిల్ వాక్యాలు, పాటలతో పాదయాత్ర చేసి, ప్రత్యేక పూజా



కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో తాళ్లూరు వెంకటాపురం, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, ఎర్ర బోయినపల్లి తో పాటు కప్పల బంధం కల్లూరు పేరు వంచ కిష్టయ్య బంజర పుల్లయ్య బంజర లోకవరం తదితర గ్రామాల క్రైస్తవులు, కన్య స్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు. నేటితో ఈ ఉపవాస దినాలు ముగిశాయి.




## ప్రమాదాల నివారణకే చెట్ల తొలగింపు...

**- 1వ వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతి రవి**

**- స్వయంగా పనులను పర్యవేక్షించిన సర్పంచ్ పంతకాని సడవలి**

**కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి మరియు ఉపసర్పంచ్ కొండ గొర్ల బానయ్య ఆదేశాల మేరకు శుక్రవారం ఒకటో వార్డులోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లు, తుమ్మ చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతి రవి స్వయంగా పనులను పర్యవేక్షించి, జేసీబీ మరియు కార్మికుల సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న పొదలను క్లియర్ చేయించారు. రహదారి వెంట దట్టంగా పెరిగిన చెట్ల వల్ల వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా వార్డులో పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని వార్డు సభ్యురాలు పేర్కొన్నారు. రోడ్డు క్లియర్ చేయడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆధివారంపేటలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యతపై అవగాహన

**- 75 గేదెలు, 45 గోజాతి పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడి...**

**కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**

కాటారం మండలం ఆధివారంపేట గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, పశుపోషకులకు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యతను వివరించారు. ఆధివారంపేట సర్పంచ్ ఓడేటి రంజిత్ పశువుల తరలణకు సహకరించారు. రైతులకు సమాచారం అందించి, పశువులను త్వరగా విడవకుండా చూసారు. అందరూ టీకాలు వేయించుకోవాలని సూచించారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ... గాలికుంటు అంటువ్యాధి పికార్నో వైరస్ వల్ల సోకుతుందని తెలిపారు. తెలంగాణలో ఓ , ఏ , ఏఎస్ఐఏ 1 రకాలు ప్రధానంగా వ్యాపిస్తాయన్నారు. మరణాలు తక్కువగా ఉన్నప్పటికీ, పాలు దిగుబడి, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గుతాయని, సంకరజాతి పశువుల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. పాకలు శుభ్రంగా ఉంచడం, 4 నెలల వయస్సు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు (ప్రతి 6 నెలలకు ఒకసారి) టీకాలు వేయించాలన్నారు. వ్యాధి సోకితే పశువులను వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ వాడాలని సూచించారు. ఈ సంవత్సరం ఉచిత టీకాల కార్యక్రమంలో పశువైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శిస్తున్నట్లు తెలిపారు . 3 నెలల వయస్సు దాటిన గేదె, ఆవు జాతి పశువులకు టీకాలు వేస్తారన్నారు. టీకా తర్వాత చెవిపోగు వేయించి, భారత్ పశుదాన్ యాప్ లో నమోదు చేయాలన్నారు. 75 గేదెలు, 45 గోజాతి పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి.రమేష్, డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం, పశుమిత్రలు నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి!!

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబుడిమాండ్

*నేలకొండపల్లి, ఏప్రిల్ 3(ప్రభాతవార్త):*

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ తక్షణమే పరిష్కరించాలని, మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు!!డిమాండ్ చేశారు. ఈనెల 6 వ తేదీన తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం లోని కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ జనరల్ బాడీ సమావేశం సంఘం డివిజన్ అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధరలు చెల్లించడంలో ప్రభుత్వాలు నిరక్ష ్యంల్లి వహిస్తున్నాయని ఆయన విమర్శించారు. పెరిగిన పెట్టుబడులు, తగ్గిన దిగుబడులతో అవస్థలు పడుతున్న అన్నదాతలకు సకాలంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారుల చేతిలో రైతులు మోసపోతున్నారన్నారు. గతంలో క్వింటా మొక్కజొన్నలు రూ. 2300లు, ధాన్యం రూ. 2400లుకు అమ్ముకోగా నేడు కేవలంరూ. 1600లుకు మాత్రమే విక్రయించి అన్నదాతలు దళారుల చేతిలో దగా పడుతున్నారన్నారు. ఎకరానికి 25 క్వింటాళ్ల పరిమితి అనే నిబంధనలను తక్షణమే ఎత్తివేయాలని రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం తగిన గిట్టుబాటు ధరలతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రానున్న కాలంలో ఉధృతమైన పోరాటాల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 18న తల్లాడలో జరిగే తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలు, 23, 24, 25 తేదీలలో కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిరక్ష ్యంల్లగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని ఐక్యం చేసేందుకు గాను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రానున్న కాలంలో యువ రైతుల మెగా సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బిక్కసాని గంగాధర్, గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల కార్యదర్శి రచ్చ నరసింహారావు, ఖమ్మం రూరల్ మండలం అధ్యక్ష, కార్యదర్శులు తోట వెంకటరెడ్డి, ప్రతాపనని వెంకటేశ్వర్లు, తిరుమలాయపాలెం మండలం అధ్యక్ష కార్యదర్శులు తుళ్లూరు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి, ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, నాయకులు భూక్య కృష్ణ, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, ఏరదేశి నరసింహారావు, మందడి కోదండ రామారావు, వాసంశెట్టి నరసయ్య, గురజాల వెంకటేశ్వర్లు, దండా రాధాకృష్ణ, నున్న మధుసూదన్ రావు, గుగులోతు వీరు నాయక్, మందడపు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## కాకరవాయిలో ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం.!

*తిరుమలయపాలెం ఏప్రిల్ 3 (ప్రభాత వార్త)*

సర్పంచ్ గూడూరు ఉపేందర్!! పద్మ దంపతులు.... కొంగరి వీరాంజనేయులు దంపతులు గుండెబోయిన ముత్తయ్య...దంపతులు పీటల మీద కూర్చొని స్వామి వారి పెళ్లి నిర్వహించారు. కాకరవాయి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. సుమారు 200 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ దేవస్థానం, కోరిన కోరికలు తీర్చే క్షేత్రంగా ప్రాంతీయ భక్తులలో విశేష విశ్వాసాన్ని పొందింది. ఈ మహోత్సవాన్ని గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ దంపతులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ స్వామివారి కళ్యాణం జరగగా, పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాతలుగా పైనంపల్లి గ్రామానికి చెందిన ధరావత్ శీను దంపతులు సేవలందించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గూడూరు ఉపేందర్ మాట్లాడుతూ, శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆశీస్సులతో గ్రామం లో ప్రజలు సుఖశాంతులతో శాంతి, సుభిక్షాలతో, పాడిపంటలు పడి పంటలు సమృద్ధిగా పండేలా వేణుగోపాలస్వామి ఆశీస్సులు కాకరవాయి ప్రజలపై ఎల్లవేళలా కురిపించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ఐక్యతను మరింత బలపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం వేణుగోపాల స్వామివారిని గ్రామ పుర వీధుల్లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్, ఉప సర్పంచ్ కొత్తపల్లి వినో!!ద శ్రీను, వార్డ్ మెంబర్లు, ధర్మపురి భవాని, ధర్మపురి నాగరాజు, కొత్తపల్లి ఉ!!ష రవి, ఎస్కే పాషా, నల్లగట్టు శ్రీనివాస్, కొంగరి ఆంజనేయులు, గుండా ఆంజనేయులు కుదుర్ల మధు గ్రామ పెద్దలు గుండాల ఎల్లయ్య గూడూరు ఉమామహేశ్వర్ కోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఉప్పునూతల నాగేశ్వరరావు, గుండెబోయిన ముత్తయ్య, కొత్తపెల్లి సైదులు, సురిగి చిన్న రాములు, ఏనుగంటి కృష్ణ, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కొండా లక్షీ ్మ నరసయ్య, కొలిశెట్టి బిక్షమయ్య, గుంటి సురేష్, గుంటి ప్రసాద్ కొత్తపల్లి మధు (కన్నయ్య), కొత్తపల్లి వెంకటేశ్వర్లు, గుండాల గంగయ్య, గుండెబోయిన వీరయ్య, గుండెబోయిన హరీష్, ఇంకా గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టర్ అత్యుత్సాహం.. క్రీడాప్రాంగణం ధ్వంసం..

### బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

*కూసుమంచి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలో ప్రజలకు ముఖ్యంగా యువకులకు, విద్యార్థినీ విద్యార్థులుకు ఉపయోగపడే క్రీడా ప్రాంగణం లేకపోవడం ఆవేదన కలిగిస్తుంది. గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడల్లో గ్రామ స్థాయి నుండే రాణించాలని కేంద్ర ప్రభుత్వ నిధులతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగినది. లక్షల రూపాయల వ్యయం తో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం నేడు కూసుమంచి మండల కేంద్రంలో అందుబాటులో లేకుండా పోయింది. ముఖ్యంగా ఈ వేసవి కాలంలో ఆసక్తి ఉన్నవారికి ఎంతో ఉపయోగకరంగా ఉండే క్రీడా ప్రాంగణం లేకుండా పోవడంతో యువత నిరాశ చెందుతున్నారు. కేవలం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం పేరుతో క్రీడా ప్రాంగణం ను సంబధిత కాంట్రాక్టర్, అధికారులు నిరక్ష ్యంల్లి, అలసత్వంతో మట్టి దెబ్బలతో నింపి, యువకుల ఆశలపై నీళ్లు చల్లారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణం స్పందించి సంబధిత కాంట్రాక్టర్, అధికారులు పైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా క్రీడా ప్రాంగణం త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థినీ, విద్యార్థులకు అందుబాటులోకి తేవాల్సిందిగా కోరారు. నత్తనడకన కళాశాల నిర్మాణ పనులు..గత ఏడాది నుండి కూసుమంచి మండల కేంద్రంలో కళాశాల భవన నిర్మాణం పనులు నాసిరకంగా, నత్త నడక నడుస్తున్నాయి. ఈ విద్యా సంవత్సరం నుంచి జూన్ ఒకటవ తేదీన జూనియర్ కళాశాల కూసుమంచి మండల కేంద్రంలో విద్యార్థినీ, విద్యార్థులకు అందుబాటులోకి రావాల్సి ఉండగా, కాంట్రాక్టర్ తీరుతో మరొక సంవత్సరం విద్యార్థులకు కష్టాలు తప్పేలా లేవు. విద్యా భ్యాసం కొరకు సుదూర ప్రాంతాలనుంచి ప్రయాణం చేయడం ముఖ్యంగా విద్యార్థినీల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. మండల ప్రజల పోరాటం ముఖ్యంగా మండల యువత పోరాటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో నిర్మిస్తున్న కళాశాల భవన నిర్మాణం నాసిరకంగా జరగడం ఆందోళన పరుస్తోంది. మంత్రి పొంగులేటి తక్షణం స్పందించి సంబధిత అధికారుల చేత అనునిత్యం పర్యవేక్షణ జరిపించాలని డిమాండ్ చేశారు.






## అమరజీవి దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

### మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని నేలకొండపల్లి మండల బిజెపి



పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు శుక్రవారం నేలకొండపల్లి నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటం కు ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అమరజీవి దొడ్డి కొమురయ్య ఉద్యమ పోరాటం గురించి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, మండల నాయకులు పుట్టా సత్యనారాయణ, సయ్యద్ మోహినుద్దీన్, కళ్యాణం నాగేశ్వరరావు, బానోతు శ్రీనివాసరావు, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

*నేలకొండపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*

గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని శుక్రవారం నేలకొండపల్లిమండలం లోని వివిధ గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని పలు చర్చిలలో తెల్లవారు జామున నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు కు సంబంధించిన బోధనలు చేశారు. మండల కేంద్రమైన నేలకొండపల్లి నందు శిలువ యాత్ర ను నిర్వహించారు. క్రీస్తును స్మరించుకుంటూ భక్తి పాటలతో గ్రామం లోని పలు వీధులలో ప్రదర్శన నిర్వహించారు. శిలువను మోసేందుకు భక్తులు పోటీ పడ్డారు. మండలం లోని చెరంవు వూధారంలో బహిరంగ శిలువ మార్గం ను నిర్వహించారు. మండలంలో గుడ్ ఫ్రైడ్ ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు చర్చి ఫాదర్స్, పాస్టర్స్, భక్తులు పాల్గొన్నారు.



## పైప్ లైన్ లీకవుతున్నా పట్టించుకోరా..?

*కూసుమంచి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) :*

పైపులైన్ లీకవుతున్నా సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూసుమంచి మండలం నర్సింహులగూడెం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పాలేరు కి సంబంధించిన పైప్ లైన్ లీకవుతుంది. ఈ నీటిప్రవాహం వరద పంట పొలాలకు వెళ్లడం వల్ల పొలాలు కోతకొచ్చిన దశలో పొలాలలోనీరు చేరుతుందని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్వరగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి కోరుతున్నారు.



# మున్సిపాలిటీలో కోట్లు స్వాహా

**అవినీతి అక్రమార్కులపై కొనసాగుతున్న ఏసీబీ విచారణ..**

**మున్సిపాలిటీ ప్రక్షాళన దిశగా పాలకవర్గం...**




**సత్తుపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

సత్తుపల్లి సర్దార్ జలగం వెంగళరావు మున్సిపాలిటీలో కోట్లాది రూపాయలు ప్రజల సొమ్ము దుర్వినియోగం కావడానికి కారకులైన అవినీతి అక్రమార్కులపై ఖమ్మం యాంటీ కరప్షన్ బ్యూరో వై రమేష్ నేతృత్వంలో 18 మంది సభ్యులు గల బృందం 18 గంటలపాటు సోదాలు జరిపి ఆర్థిక అక్రమాలలోపాలు కనిపెట్టారు. మున్సిపాలిటీలో ఆదాయాలు 22 కోట్ల వరకు వసూలు చేయాల్సి ఉండగా కేవలం ఏడు కోట్ల రూపాయలు వసూలు అయినయి అని అధికారులు, సిబ్బంది, చేతులు దులుపుకొని మిగతావి వసూలు కాలేదు అని చెప్పటం వెనుక ఆంతర్యం ఏమిటి అని పట్టణ ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఏసీబీ అధికారుల తనిఖీల్లో ఎల్ఆర్ఎస్, హౌస్ టాక్స్ ల, బోర్డింగుల విషయంలో అధికారులకు సిబ్బందికి మధ్య లక్షల్లో పెద్ద ఎత్తున డబ్బులు మారాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా బిల్లు కలెక్టరుగా వ్యవహరిస్తున్న నాగు బండి నరసింహారావు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు మధ్య వారి ఫోన్లో పరిశీలన చేయగా ఆర్థిక లావాదేవీలు, మధ్యవర్తులు మధ్య నడిసినట్లు ఏసీబీ సభ్యుల విచారంలో తేటతెల్లమైంది. కోట్లాది రూపాయలు నిధులు ఓ పక్క పాలకవర్గం లేకుండా ఉండేసరికి అధికారుల పాలనలో ఈ నిధులు పక్కదారి పట్టాయని ప్రజలు ప్రజా సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. దాదాపు యాడాది కాలం పాటు మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకపోయేటప్పటికి అధికారుల కనుసనల్లో పాలన కొనసాగడంతో పెద్ద ఎత్తున ఈ అవినీతి అక్రమాలు జరిగాయని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. హౌస్ టాక్స్ లు విషయంలో ఎల్ఆర్ఎస్ విషయాల్లో, షాపింగ్ కాంప్లెక్స్ అద్దెల, విషయంలో మున్సిపాలిటీకి లక్షలాది రూపాయలు చెల్లించామని ప్రజలు పేర్కొంటుండగా అట్టినిధులు ఎవరి జేబుల్లోకి చేరాయి అనేది ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**మున్సిపాలిటీప్రక్షాళన దిశగా పాలకవర్గం...**

సత్తుపల్లి మున్సిపాలిటీ ఏర్పడిన దగ్గర్నుంచి ఇప్పటివరకు మచ్చ లేకుండా సాగుతున్న ఈ కార్యాలయానికి నేడు అధికార పార్టీ పాలనలో ఏసీబీ సోదాలు చేయడంతో పాలకవర్గంలో తీవ్రంగా చర్చ జరుగుతుంది. మున్సిపాలిటీలో కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని అనుమానాలు ఏసీబీ బృందం వ్యక్తం చేయటంతో పాటు ప్రభుత్వానికి కూడా అట్టి నివేదికల జాబితాను అందజేయడం జరిగింది. మున్సిపాలిటీలో, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, శానిటేషన్, వాటర్ సప్లై, జి పి ఓ లు, తదితర విభాగాల్లో 28 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉండగా, పై విభాగాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు 128 మంది వరకు కొనసాగుతున్నారు. ఇట్టి పర్మినెంట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సైతం బిఆర్ఎస్ ప్రభుత్వం పాలననుండే కొనసాగుతూ ఉండటంతో, నేడు మున్సిపాలిటీలో నిధులు దుర్వినియోగం పేరుతో ఏసీబీ బృందం సోదాలు చేయటం పట్ల ప్రస్తుత అధికార పాలకవర్గం జీర్ణించుకోలేక పోతుంది. ఈ అవినీతి అక్రమాల పేరుతో మున్సిపాలిటీకి చెరగని మచ్చరావడంతోమున్సిపాలిటీలోనిపర్మినెంట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులులలో, ప్రక్షాళన చేసే దిశగా పాలకవర్గం ఉపక్రమించింది. అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోండి చైర్పర్సన్... మున్సిపాలిటీ లో అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా మున్సిపాలిటీల్లో పూర్తి స్థాయిలో ప్రక్షాళన కొనసాగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా శుక్రవారం ప్రభాతవార్తకు తెలిపారు.

# జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు. జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా ఏప్రిల్ 1 నుండి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్ కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడగా, ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్ గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్ కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై విపులంగా శిక్షణ అందించారు. శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్ ను అవుట్ ఫీల్డ్ కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ సమక్షంలో నిర్వహించారు.

ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్ కు ప్రత్యక్ష అనుభవం లభిం చింది. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జన గణన లో సేకరించే సమా చారం ప్రభుత్వ విధా నాల రూప కల్పనకు ఎంతో కీలకమని అన్నారు . అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎటువంటి నిరక్ష ్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వ ర్తించాలని సూచి ంచారు. ప్రజలతో మర్యాదాపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం కొనసాగింది.





## ప్రజలందరిలో వసుదైక కుటుంబం భావన వెల్లి విరియాలి

**ప్రపంచమంతటా శాంతి సమకూరాలి**

**సర్వ మానవాళి రక్షణ కోసం సిలువ మోసిన ఏసుప్రభువు**

**దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింపజేయాలి**

**గుడ్ ఫ్రైడే సిలువ యాత్రలో ఖమ్మంలో ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్**

**ఖమ్మంలో ఐదు వేల మందితో ఎనిమిది కిలోమీటర్లు సాగిన సిలువ యాత్ర**

**ఆకట్టుకున్న ఏసుక్రీస్తు సిలువ వేసే సన్నివేశం**

**బోరున రోదించిన మహిళా విశ్వాసులు**

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త,ఏప్రిల్ 3,**



ప్రజలందరిలో వసుదైక కుటుంబం అనే భావన వెల్లి విరియాలని ప్రపంచమంతటా శాంతి నెలకొనాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగరంలోని వైరా రోడ్డు లో ఉన్న నార్త్ ప్యారిస్ సెయింట్ ముజ్జకొని చర్చ్ నుంచి ప్రారంభమైన సిలువ యాత్రను బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ సర్వ మానవాళిని పాపాల నుంచి రక్షి ంచడానికి ఏసుప్రభు సిలువ మోసారని కఠినమైన శ్రమలను అనుభవించారని తెలిపారు. దైవ కుమారుడైనప్పటికీ క్రీస్తు ప్రభువు ఎన్నో కష్టాలతో బాధింపబడి జనుల రక్షణ కోసం ప్రాణాలర్పించి , క్షమాపణ పంచి త్యాగము చేసిన వ్యక్తి ఏసుప్రభు అని తెలిపారు. బడుగు బలహీన కుటుంబాలకు వెలుగులు నింపి అందరికీ పరలోక దీవెనలు పంచిన దైవ కుమారుడు లోక రక్షకుడు అని తెలియజేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింప చేయాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పెద్ద మనసుతో తమ తీర్పును పునః సమీక్షి ంచుకోవాలని కోరారు. ఖమ్మం వైరా రోడ్ ఆర్ సి ఎం చర్చి నుంచి ప్రత్యేక వాహనంలో సిలువ ధారణ సన్నివేశాలను ప్రదర్శిస్తూ సిలువయాత్ర నిర్వహించారు. 40 రోజులు ఉపవాస దీక్షలో ఉన్న యువకుడు నవీన్ ను ఏసుప్రభు వేషధారణలో సిలువపై ఉంచి భటులు విపరీతంగా కొట్టే సన్నివేశాలను ప్రదర్శించగా మహిళా భక్తులు బోరున రోదించారు. దాదాపు 5000 మంది భక్తులతో ఎనిమిది కిలోమీటర్లు ఆధ్యాత్మిక గేయాలతో, భక్తి ఉపన్యాసాలతో నార్త్ ప్యారిస్ చర్చి నుంచి సిలువయాత్ర వైరా రోడ్డు అంబేద్కర్ సెంటర్ , ఇల్లందు క్రాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, కొత్త బస్టాండ్ రోడ్డు, రాపర్తి నగర్ రోడ్డు, ఓవర్ బ్రిడ్జి మీదగా కరుణగిరి పుణ్యక్షేత్రానికి చేరుకుంది. కరుణగిరి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ఆధ్యాత్మిక శోభతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు ఫాదర్ సూరేపల్లి ఐజక్, ఫాదర్ విజయ్ కుమార్, ఫాదర్ జి సురేష్, ఫాదర్ జ్ఞానేష్, ఫాదర్ జయరాజు, ఫాదర్ గోవా శౌరయ్య, ఫాదర్ ఏసు రాజు, ఫాదర్ జోసెఫ్, ఫాదర్ రాజు, ఫాదర్ టి ఆంటోనీ, కొమ్ము ప్రసాద్, ముత్తమాల ప్రసాద్,బ్రదర్స్, సిస్టర్స్, పలు ఆర్.సి.యం చర్చ్ ల సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

